

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 13 ఫిబ్రవరి 2025 11 పేజీలు


# నిర్వహణపై పట్టింపేది...?

- పేరుకు పోయిన చెత్త
- పిచ్చి మొక్కలతో నిండిపోయిన పరిసరాలు
- తుప్పు పట్టిపోతున్న జిమ్ పరికరాలు
- అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు



**సూర్య గంభీరావుపేట**

ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లు నిర్వహణ లోపంతో అధ్వానంగా తయారవుతున్నాయి. ప్రజలలో ఆరోగ్య స్పృహ పెరగడంతో గత ప్రభుత్వం అవసరమైన చోట జిమ్ లను ఏర్పాటు చేసింది. ఒక్కో జిమ్ కు సుమారు రూ. 15లక్షలు ఖర్చు చేసింది. గంభీరావుపేట మండల కేంద్రంలో రెండు చోట్ల ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణను గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయి. దీనివల్ల జిమ్ కు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. నిర్వహణ లేకపోవడం వల్ల జిమ్ లు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. (మిగతా 2లో)







## విద్యార్థుల్లో .....
# కళానైపుణ్యాన్ని ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళ , సైన్స్ ఎగ్జిబిషన్ ను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కస్తూర్బా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులు తయారుచేసిన వివిధ కళాకృతులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎంతో కళా నైపుణ్యం బాగుందని, దాన్ని వెలికి తీయాలని అన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు.ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

2లో




- పీవోల శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎలక్షన్ కమిషన్ నియమావళికి అనుగుణంగా ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది.

# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం కీలకం

- పరిస్థితులకు అనుగుణంగాఅధికారులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు జిల్లా ఆర్మడ్ విభాగం కూడా ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తోందని జిల్లా ఎస్పీ మహాజన్ అభినందించారు.సాయుధ దళాల వార్షిక పునరుచ్ఛరణ ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ మైదానంలో సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఆర్మడ్ విభాగం కూడా ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తోందని,ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్ళను ఎదుర్కోవడానికో సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.ఆర్మ్ డ్ రిజర్వ్,సాయుధ దళాల వార్షిక మొబిలైజేషన్ శిక్షణలో భాగంగా సిబ్బందికి,అధికారులకు ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మొనల్ డ్రిల్, గార్డ్ మౌంటింగ్, మాబ్ఆపరేషన్, ఫైరింగ్,నాకబంది,పికెట్స్,విఐపిబందోబస్త్ డ్యూటీ,ప్రిజనర్,క్యాష్ ఎస్కార్ట్స్,లా అండ్ ఆర్డర్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు.పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమై నదన్న ఆయన పోలీసులు తమ వృత్తి నైపుణ్యాల ను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుం టూ,శారీరక దారుఢ్యం సక్రమంగా ఉండేలా చూసుకోవడానికి మొబిలైజేషన్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యాజీవితంలో వ్యాయామం, యోగా భాగం చేసుకుంటూ (మిగతా 2లో)



# కన్నుల పండువగా సింగాపూర్ శ్రీనివాస కళ్యాణం

**సూర్య, హుజూరాబాద్ రూరల్**



2లో

# నిర్వహణపై పట్టింపేది....?

**(మొదటి పేజి తరువాయి)**

**- పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలు..**

మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో సబ్ స్టేషన్ పక్కన ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ పరిసరాలు పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో నిండి అధ్వానంగా తయారైంది. ఈ జిమ్‌లో లైట్లు లేకపోవడంతో చీకట్లోనే ఇబ్బందులు పడుతూ కసరత్తు చేస్తున్నారు. ఇప్పటివరకు గ్రీసింగ్ చేయకపోవడంతో వాటిల్లోని పరిసరాలు తుప్పు పట్టిపోయి సరిగ్గా పనిచేయడం లేదు.

**- నర్మాలకు వెళ్లే దారిలోనూ...**

నర్మాల గ్రామానికి వెళ్లే దారిలో ఏర్పాటుచేసిన



జిమ్ పరిసరాలు చెత్త పిచ్చి మొక్కలతో దర్శనవి ఎస్తుంది. జిమ్ లా నిర్వహణ అధికారులు పట్టిం చుకోకపోవడంతో పలు సమస్యలు తలెత్తుతు న్నాయి. దీనివల్ల అక్కడకు వచ్చే ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు.

**- అధికారుల నిర్లక్ష్యం..**

ఈ జిమ్ లు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో ప్రతిరోజు పెద్ద సంఖ్యలో ప్రజలు వినియోగించుకుంటున్నారు. జిమ్ ల నిర్వహణ గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చూపుతు ఉండడం వల్ల రాబోయే రోజుల్లో అందులోని పరికరాలు పూర్తిగా తుప్పు పట్టి పనికిరాకుండా పోయే అవకాశాలు ఉన్నా యి. అధికారులు స్పందించి పేరుకుపోయిన పిచ్చి మొక్కలు చెత్తాచెదారాన్ని తొలగించి జిమ్ ల నిర్వాహణపై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సెంటినరీ కాలనీకి తగ్గిన గోదావరి నీరు - ప్రత్యామ్నాయ చర్యలు ప్రారంభం

**-ఫిల్టర్ బెడ్డుకు తక్కువ ఖర్చుతో పైప్ లైన్ నిర్మాణం -బోర్ వెల్ మరమ్మత్తులకు రూ.3.88 లక్షలతో టెండర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 ఏరియా సెంటినరీ కాలనీలో సుమారు 2500 క్వార్టర్ లు ఉన్నాయి. ఇక్కడికి 25 కిలోమీటర్ల దూరంలోని గోదావరి నది నుండి గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ ఫిల్టర్ బెడ్ ద్వారా 8వ కాలనీ మీదుగా సెంటనరీకాలనీ కి నీటి సరఫరా జరుగుతుంది. సెంటినరీ కాలనీలో రెండు వాటర్ ట్యాంకులు ఉండగా, ప్రతిరోజు 6 లక్షల గ్యాలన్ల నీరు రావాల్సి ఉండగా 1.5 లక్షల గ్యాలన్ల నీరు రావడం లేదు. 13 గంటలు రావాల్సిన నీరు, 3 గంటలు మించి రావడం లేదు. దీంతో కాలనీ వాసులకు నీటి సరఫరా లో ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. రాబోయే వేసవి కాలం ప్రారంభం అవ్వడంతో నీటి ఎద్దడి నివారణ పై ఆర్జీ-3






యాజమాన్యం దృష్టి సారించింది.

**- నీటి ఎద్దడి నివారణ పై అధికారులు కసరత్తు**

సెంటినరీ కాలనీ లో వేసవి కాలం నీటి ఎద్దడి నివారణ పై జీ.ఏం నరేంద్ర సుధాకర రావు ఆదేశాలతో సివిల్ డీజీఎం బి. రాజేంద్ర కుమార్ ప్రత్యామ్నాయ చర్యలు ప్రారంభించారు. గతం లో జీఎం కార్యాలయం ప్రాంతంలో ఓసీపీ -2 ఎంసీసీ ప్రాంతం నుంచి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వరకు సుమారు రూ.2 లక్షలతో పైప్ లైన్ వేసారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి సెంటినరీ కాలనీ ఫిల్టర్ బెడ్ వరకు ఉన్న పాత పైప్ లైన్ ను మరమ్మతులు చేశారు. ఎంసీసీ వద్ద ఉన్న బోర్ కు 25 హెచ్. పీ పంపు, మోటార్ ఉంది. దీని ద్వారా ఫిల్టర్ బెడ్ లో వాటర్ నింపి సరఫరా చేసే ఆలోచనలు అధికారులు ఉన్నారు. ఫిల్టర్ వద్ద 2 బోర్లు ఉండగా, 3 హెచ్.పీ పంపులు, మోటార్లు రెండు బిగించారు. సెంటినరీ కాలనీలో బోరింగ్ ల మరమత్తులకు రూ. 3.88 లక్షల నిధులతో టెండర్లు పిలిచారు. అన్ని బోరింగ్ లను మరమ్మతులు చేయించుతామని జీఎం నరేంద్ర సుధాకర్ రావు తెలిపారు.

## కన్నుల పండుగగా నల్లగొండ నరసింహుని రథోత్సవం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నాలు గు రోజులపాటు జరుగుతున్న బ్రహ్మో త్సవాలు నేటితో ముగిసినట్లు అర్చకు లు, అధికారులు ప్రకటించారు. బ్రహ్మోత్సవాల్లో చివరి రోజులో భాగంగా బుధవారం స్వామివారి రథోత్సవం అధికారులు చేపట్టారు. ఐదు రోజు లుగా ఎదురుచూస్తున్న స్వామి వారి రథోత్సవం సందర్భంగా భక్తులు తమ కోర్కెలను, మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం పూర్ణాహుతి, చక్ర తీర్థము, పుష్పయాగము, గ్రామ బలి, కార్యక్రమాలు నిర్వహించడంతో జాతర బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు అధికారులు ప్రకటించారు వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

## పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు సుభిక్షం

**- బీఆర్ఎస్ నేత చెల్మెడ నరసింహారావు**

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం చెక్కపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహ రావు హాజరై మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. కెసిఆర్ పదేండ్ల పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని, గడిచిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు ఇచ్చే రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి బిఆర్ఎస్ బలాన్ని బలగాన్ని చూపించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గోసుకుల రవి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హను మాన్లు, తాజా మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మి నరసింహ స్వామీ,వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆది, చల్మెడ, లోక, ఎనుగు**

**సూర్య కథలాపూర్ 02**



మండలంలోని కలిగోట, పోతరం, తాండ్రియాల గ్రామాల్లో బుదవారం లక్ష్మి నరసింహ స్వామీ, వేంకటేశ్వ ర స్వామి వారి కళ్యాణోత్సవంను ఘనంగా నిర్వహించారు. తాండ్రి యాలలో శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 40వ కళ్యాణ మహోత్సవం, కలిగోట, పోతారం గ్రామాల్లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ కళ్యాణం ను గ్రామ దేవాలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, భారస వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు, మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి, భారస సీనియర్ నాయకుడు ఎనుగు మనోహర్ రెడ్డి లు వేరు వేరుగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంతకుముందు దేవాలయ కమిటీ నిర్వాహకులు నాయకులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## రెండోసారి సిఅండ్ఎండి పొడిగింపుతో... గనుల బాట పట్టిన సిఅండ్ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ కి రెండోసారి పొడిగింపు రావడం తో ఆయన బొగ్గు ఉత్పత్తి పై దృష్టి సారించారు. ఈ మేరకు బుధవారం శ్రీరాంపూర్, మందమర్రి డివిజన్ లలో నూతన డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పిపి) తో కలిసి ఆయన పర్యటించారు. ఆర్ కె-7 బొగ్గు గనిలోకి దిగి అక్కడి



స్థితిగతులను, బొగ్గు ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట మందమర్రి జిఎం దేవేందర్, బెల్లంపల్లి జీఎం మునిగంటి శ్రీనివాస్, ఏజెంట్ కుర్మా రాజేందర్, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

**(మొదటి పేజి తరువాయి)**

ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లా డుతూ పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అందించిన కరదీపిక లోని మార్గదర్శ కాలు పాటించాలని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ తేదీన నిర్ణీత ఫారాలను పొరపాటు లేకుండా పూరించాలని, ఫారం 16, పిఓ డైరీ ని జాగ్రత్తగా నింపాలని సూచించారు. ఓటర్ వివరాలను పరిశీలించి గుర్తింపు కార్డుతో సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతి ప్రిసైడింగ్ అధికారికీ పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్స్ సీల్ విధానం డెమోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి పవన్ కుమార్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మాస్టర్ ట్రైనర్లు అమరేందర్ రెడ్డి, సంపత్, రజనీష్ పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సింగాపూర్ శ్రీనివాస కళ్యాణం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని శ్రీ పద్మాగోదా సమేత వెంకటే శ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన బుధవా రం వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. భక్తుల గోవింద నామస్మరణలు, వేద పండితుల మంత్ర ఘోషణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్ర పఠనం, వ్యాఖ్యానం భక్తులను ఆకట్టుకుంది. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని, ఉత్సవ విగ్రహాలకు, స్వామివారి, అమ్మవారి మూల విరాట్టు విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. దేవాలయాన్ని పూలమాలలతో సర్వాంగ సుందరం గా తీర్చి దిద్దారు. వివాహ ఘట్టాలను, మాంగళ్య ధారణ వంటి ఘట్టాలను వివరిస్తూ, ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావు, హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్, కిషన్ రావు, ప్రణవ్ బాబు, ఇంద్రనీల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం కీలకం

**(మొదటి పేజి తరువాయి)**

శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని స్పష్టం చేశారు. నిరంత రం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబ పరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుం టామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఆర్.ఎస్.ఐలు శ్రవణ్ యాదవ్, రమేష్, సాయి కిరణ్, దిలీప్, రాజు, జునైద్, సిబ్బంది ఉన్నారు.

## నిరుద్యోగ యువకుల హక్కుల కోసం పోరాటం చేస్తా..

**- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలకు రావలసిన ఫీరీయంబర్స్మెంట్ ను ప్రభుత్వం విడుదల చేసిన తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓట్లు అడగాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్,మెదక్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్న చిన్నమైల్ అంజిరెడ్డి బుధవారం సిరిసిల్లలో పర్యటించారు. ఈ సందర్భంగా సిరిసిల్లలో బిజెపి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మాట్లాడుతూ బిజెపి అవినీతి లేని పార్టీ అని, యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర బడ్జెట్లో 12 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. అమలు కాని హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాష్ట్రవ్యాప్తంగా విద్య సంస్థలకు రావాల్సిన రియంబర్స్మెంట్ ను విడుదల చేసిన తర్వాతే ఓట్లు అడగాలని అంజిరెడ్డి డిమాండ్ చేశారు. 7500 కోట్లు విద్యాసంస్థలకు రావాలన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, యువశక్తి పేరిట ప్రతి ఒక్కరికి స్కూటీలు, లాప్టాప్ లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చిన తర్వాతే కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువకుల హక్కుల కోసం మండలిలో కృషి చేస్తానని అంజిరెడ్డి తెలిపారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

గురువారం 13 ఫిబ్రవరి 2025 3


# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**- ఆర్ఓలు, ఏఆర్ఓలకు శిక్షణా కార్యక్రమం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఎన్నికల విధులలో ఉన్న ఆర్ఓలు, ఏఆర్ఓలు ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని జెడ్పి డిప్యూటీ సీఈవో గీత అన్నారు. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల విధుల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం రిటర్నింగ్ ఆఫీసర్,అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ లకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ, ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాలని, నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు




ఆస్కారం లేకుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక)ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటీని, పార్టీ గుర్తుల కేటాయింపు,బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తదితర అంశాలపై పది మంది మాస్టర్ ట్రైనర్లు వివరించారు. ఎలాంటి ఆక్షేపణలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మాస్టర్ ట్రైనర్లు, ఆర్ఓలు, సహాయ ఆర్ఓలు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి వార్షిక మొబైలైజేషన్‌లో భాగంగా ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. బుధవారం జిల్లాలోని సర్ధపూర్ బెటాలియన్ ఫైరింగ్ రేంజ్ లో జరిగిన ఫైరింగ్ శిక్షణ, ఫైరింగ్ ప్రాక్టీస్ ను ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షించారు. సిబ్బందితో పాటు ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసు అధికారులు అన్ని రకాల ఆయుధాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ప్రాక్టీస్, శిక్షణలు సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని,శిక్షణలో నేర్పించిన మెలకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతల పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు,సిబ్బందిని ఎస్పీ అభినదించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుప్పి మాంసం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**- వన్యప్రాణులను ఎవరు వేటాడినా చర్యలు తప్పవు**

**- అటవిశాఖ డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో దుప్పి మాంసం అమ్ముతున్న వ్యక్తిని అటవీశాఖ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి తెలిపిన



వివరాల ప్రకారం ముస్తఫా నగర్ గ్రామంలోని అడ్డగుట్ట అటవీ ప్రాంతంలో కోనరావుపేట మండలానికి చెందిన గంట కొమురయ్య అనే వ్యక్తి దుప్పిని చంపి మాంసం ముస్తఫా నగర్ గ్రామంలో అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు దాడి చేసి కొమురయ్య అనే వ్యక్తిని పట్టుకుని దాదాపు 30 కేజీల దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతని పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. అటవీ జంతువులను ఎవరు వేటాడి చంపిన వన్యపాణి సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి హెచ్చరించారు. వీరివెంట అటవీశాఖ బీట్ అధికారి రమేష్, సిబ్బంది ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ నుండి కుర్ర రాకేష్ బహిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల కమిటీ నుండి ఎస్ఎఫ్ఐ జిల్లా నాలుగో మహాసభలో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కుర్ర రాకేష్ ను ఎస్ఎఫ్ఐ నుండి బహిష్కరిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఈనెల ఐదున జరిగిన జిల్లా మహాసభలో కుర్ర రాకేష్ ను



జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని,ఎస్ఎఫ్ఐ నిబంధనలకు విరుద్ధంగా పనిచేసినందుకు బహిష్కరిస్తున్నట్లు భవిష్యత్తులో కుర్ర రాకేష్ కు ఎస్ఎఫ్ఐకి ఏలాంటి సంబంధం లేదని అన్నారు. క్రమశిక్షణ చర్యలులో భాగంగా జిల్లా కమిటీ చర్యలు తీసుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, గుండెల్లి కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న మహిళ రిమాండ్

**సూర్య. ఇల్లంతకుంట**

అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తున్న మహిళపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన గంట సమ్మవ్వ 27 అనే మహిళ అక్రమంగా రేషన్ బియ్యంను భర్త కొమురయ్య ఆదేశాల మేరకు పిడిఎస్ రైస్‌ను అక్రమంగా రహింఖాన్ పేట గ్రామంలోని ప్రజల నుండి కొనుగోలు చేస్తుండగా పోలీసు కానిస్టేబుళ్లు ఆమె నుంచి 1.5 క్వింటాల్స్ బియ్యం స్వాధీనపరచుకొని వారిద్దరిపై కేసు చేసి సమ్మవ్వను రిమాండ్ చేసినట్లు తెలిపారు. పిడిఎస్ రైస్‌ను అక్రమంగా ఎవరైన కొనుగోలు చేసినట్లుయితే కేసు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## క్రమ పద్ధతిలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలి

**- లింగన్నపేట పిహెచ్‌సి తనిఖీ చేసిన డిఎం హెచ్ ఓ రజిత**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్లారెడ్డిపేట ముచ్చర్ల గ్రామాల ఆరోగ్య ఉప కేంద్రాలను డి ఎం హెచ్ ఓ రజిత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు రేబీస్ వ్యాక్సిన్, పాము కాటు వ్యాక్సిన్‌లతో పాటు సరిపడ మందులు ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆయా కేంద్రాల రికార్డులను జాతీయ వ్యాధి నిరోధక టీకాల రికార్డులను పరిశీలించారు. 0–5 పిల్లలకు క్రమ పద్ధతిలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలన్నారు. ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను వైద్య సిబ్బంది సాధించాలని రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని తీవ్రంగా మందలించారు. పద్ధతి మార్చుకోకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్త భవనానికి రహదారి సరిగా లేక పోవడంతో అంబులెన్స్ వచ్చే విదంగా రహదారి మరమ్మతుల కోసం





ఎంపీడీవోకు నివేదిక అందించాలని వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డికి డిఎం హెచ్ఓ రజిత సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినజిల్లా వైద్యాధికారులు

**సూర్య బోయినపల్లి**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సంపత్, డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ బోయిన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, అవుట్ పేషంట్ విభాగం, ల్యాబ్, డెలివరీ రూమ్స్ లను పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు 100% పురోగతి సాధించాలని సిబ్బందిని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, సూపర్వైజర్స్ శశి కుమార్, హేమలత,ఫార్మసిస్ట్ రాజకుమార్,స్టాఫ్ నర్స్ మహేశ్వరి,కిరణ్ పాల్గొన్నారు.

## జాతీయ నంది అవార్డు గ్రహీత నీలకంఠంకు సన్మానం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాలకు చెందిన జాతీయ నంది అవార్డు గ్రహిత గుండెల్లి నీలకంఠంకు పూర్వ విద్యార్థులు ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల నర్మాలలో బుధవారం ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు స్వామి, రాజు, రత్నాకర్, ధర్మేందర్, మహేందర్, నర్సింలు, మధు, లతీఫ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం

**సూర్య తంగళ్ళపల్లి**





తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి పౌర్ణమి సందర్భంగా పంచామృతాలతో అభిషేకాలు చేసి,విశేష అలంకరణ అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్,రాపెల్లి ఆనందం,గజభీంకర్ రాజన్న,మచ్చ అంజనేయులు,అంకారపు రవీందర్,సామల రమేష్,సామల గణేష్, కే.అంజనేయులు, కోడం రమేష్, కందుకూరి రామా గౌడ్, ఆలయ పూజారి విష్ణువర్ధన్, అన్నప్రసాద వితరణ దాతలు కామినేని శ్రీనివాస్, పద్మావతి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు గజ్జలు పంపిణీ

**సూర్య బోయినిపల్లి**



మండల కేంద్రంలో జరిగే పోచమ్మ ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ పండగ సందర్భంగా డప్పు కళాకారులకు గజ్జలు పంపిణీ చేసిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నల్లమోహన్. ఈ కార్యక్రమంలో ఎడ పల్లి రాజయ్య, కన్నం రాజు, కన్నం లచ్చయ్య, ఎడపల్లి సంజీవ్, కన్నం లచ్చయ్య, గడ్డం తిరుపతి, చంద్రగిరి రాజశేఖర్, బొడ్డు శేఖర్ తదితరులున్నారు.

## ఈనెల 16న జిల్లా బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్, సెలెక్షన్స్

**సూర్య. ఇల్లంతకుంట**

ఈ నెల 16 నమండలం లోని గాలిపల్లి లో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్ కం సెలక్షన్ నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అధ్యక్షులు, కార్యదర్శులు ముస్కు మల్లారెడ్డి, సింగారపు తిరుపతి, మండల కార్యదర్శి మామిడి శ్రీనివాస్‌లు ప్రకటనలో బుధవారం తెలిపారు. రాష్ట్ర కబడ్డీ సంఘం ఆదేశానుసారంతో ఈ నెల 16న మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బాల బాలికలు తేది 01-04-2009 తర్వాత జన్మించి, 55 కిలోల బరువు దాటకుండా ఉండాలని, వారి వెంట ఒరిజినల్ పుట్టిన తేదీ సర్టిఫికెట్ లేదా ఒరిజినల్ ఆధార్ కార్డు వెంట తీసుకొని ఉదయం 8:30 గంటల వరకు క్రీడా మైదానంలో రిపోర్టు చేసి ఇట్టి పోటీలను విజయవంతం చేయాలని కోరారు. గాలిపల్లి పాఠశాల సాన బాబు 9440350422, మామిడి శ్రీనివాస్ 9966374646 లను సంప్రదించాలని కోరారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## ఘనంగా వెలుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య-కోరుట్ల**

పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్‌లో గల వెలుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ ఉత్సవాల్లో



సీనియర్ పాత్రికేయుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకుడు బలిజ రాజారెడ్డి సామల రమేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సామల రమేష్, మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్. మాజీ కౌన్సిలర్ సామల గంగా నరసయ్య, చిన్న సాయబు, నరసయ్య, భాస్కర్, దశరథం వేణుగోపాల్, సురేష్, నరేష్, సత్యం, ఉయ్యాల నరసయ్య, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, మగ్గిడి వెంకటి, పసుల కృష్ణ ప్రసాద్, పేట అశోక్, పసుల చిన్నయ్య, దామ కొండయ్య, దేవదాస్, రాజు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్స్ సమస్యలపై కృషి చేస్తా

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎలగొండ కృష్ణ హరి**

**సూర్య పెగడపల్లి**



పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో పోరాటం చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎలగొండ కృష్ణ హరి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఇండిపెండెంట్‌గా మీ ముందుకు వస్తున్నానని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని పేర్కొన్నారు. 19 92 నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా సేవలందిస్తున్నానని ఎన్.ఎస్. యుఐ మొదలుకొని మండల యువజన కాంగ్రెస్ శాఖ అధ్యక్షునిగా 1998 కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఉపాధ్య క్షుడిగా, 2014-19 వరకు పెగడపల్లి మండలం బతికే పెల్లి ఎంపీటీసీగా, ధర్మపురి నియోజకవర్గ ఎంపిటిసిల ఫోరం కన్వీనర్‌గా, జర్నలిస్టుగా, ప్రజల సంక్షేమ కోసం పాటుపడానని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రులు సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా ఇండిపెండెంట్‌గా మీ ముందుకు వస్తున్నానని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సేవలందించని వారికి 2023 శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 13 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల అభ్యర్థులకు మద్దతు తెలుపని వారికి ఏ రోజు కూడా భుజం మీద కాంగ్రెస్ కండువా కప్పుకొని, చేతి గుర్తుకే మన ఓటనని నాయకునికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని పేర్కొన్నారు. కరీంనగర్ పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని అన్నారు.

## ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్**

**సూర్య జగిత్యాల**



ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం పట్ల స్వశక్తి సంఘాల సభ్యులకు పూర్తి స్థాయిలో సెర్ప్ సిబ్బంది అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఆరోగ్యం, పౌష్టికాహారంపై శిక్షణ తరగతులకు ఆయన హాజరై గ్రామాల్లో మహిళలకు ఆరోగ్యం పట్ల,సరియైన ఆహారం తీసుకోవడం, ఇంట్లో,ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవడం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల, పిల్లల కు మంచి ఆహారం ఎలా,ఎటువంటి వి అందించాలి అనే అంశాలపై వెయ్యి రోజుల ప్రణాళికలు రూపొందించుకొని వారి కుటుంబం పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా ఉండేలా పూర్తి స్థాయిలో అవగాహన, శిక్షణ కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతూ ఇట్టి శిక్షణ తరగతులు రెండు బ్యాచ్ లుగా చేసి 9 మండలాల చొప్పున శిక్షణా ఇవ్వడం జరుగుతుందని,శిక్షణ పొందిన ఎపియం, సిసి లు మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో మండల, గ్రామ సమాఖ్య సభ్యులకు, వి.ఓ.ఏ.లకు,కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించి గ్రామాల్లో హెచ్.డి.కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. ఇట్టి శిక్షణ తరగతులకు జిల్లా శిక్షకులు హెచ్.డి. వింగ్ డిపియం మల్లేశం, డిపియంలు మానిక్ రెడ్డి,విజయభారతి, వనజ, వెంకటేష్, శిక్షకులు ఎపియంలు శంకర్, రామదేవిలు,9 మండలాల ఎపియం లు,జిల్లా సిబ్బంది సి.సి.లు, యం.ఎస్.సి.సి.లు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక మహాసభను విజయవంతం చేయాలి

**- ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్**

**సూర్య పెగడపల్లి**



ఈనెల 22న జిల్లా భవన నిర్మాణ కార్మిక మూడవ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం భవన కార్మికుల మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ మా సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని,సంక్షేమ బోర్డులో ఉన్న కోట్లాది రూపాయలు ఇతర అవసరాలకు ప్రభుత్వం వాడకుండ కార్మికులకే చెందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నూతన లేబర్ కార్డు జారీ చేయాలి. సహజ మరణానికి ఐదు లక్షలు బీమా, హెల్త్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, యాక్సిడెంట్ బెనిఫిట్ 10 లక్షలు, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతూ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కార్మికుల ఐక్యతను చాటుతూ జిల్లా 3వ మహాసభను అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శనిగారపు ప్రవీణ్ ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్, బొమ్మనశంకర్, బొమ్మన బాబు, సుంకే ప్రకాష్, బొమ్మన పురుషోత్తం,మల్యాల అంజయ్య, వద్లూరి అంజయ్య, బొల్లం రవి, బైర అంజయ్య, బైరరాజ్ కుమార్, బొమ్మన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పి హెచ్ సి ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం జిల్లా వైద్యాధికారి ప్రమోద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పి హెచ్ సి లోని ఫార్మాసీ, ల్యాబ్, అవుట్ పేషెంట్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం మేనేజర్ రవీందర్, వైద్యురాలు సిందుజా, హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కర్ణాటక రాష్ట్రంలో ఒగ్గు కళాకారునికి ప్రశంసా పత్రం

**సూర్య గొల్లపల్లి**



కర్ణాటకలో న్యూ ఢిల్లీలోని మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద సంగీత ఉత్సవంలో తెలంగాణ మట్టి కళారూపం అయిన ఒగ్గు డోలు ప్రదర్శనకు గొల్లపల్లి మండలం ఆత్మకూరు నుంచి దీకొండ ఒగ్గు పర్వాతలు కళా బృందం వెళ్లి అత్యద్భుతంగా ప్రదర్శన చేశారు. ఒగ్గు డోలు విన్యాసాలతో, తాల మేళాలతో, గజ్జల నాదాలతో అందరిని ఆకట్టుకొని వారి అభినందనలతో గుర్తింపు పొందిన దీకొండ రాజశేఖర్ కి అందరి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డి. రాజశేఖర్, డి. రితిక్, ఎస్. కోమర్, డి అంజిత్, పి. అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ శివారు ప్రాంతంలో గుట్టపై వెలసిన గుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని పండితులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,అర్చనలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. దాతల సహాయంతో భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల,రేగుంట,రామారావు పల్లె, సాతారం వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఖయ్యూం, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల అర్బన్ మండలం అంభారిపేట లో కొండపైన స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి 25వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ ప్రాంగణంలో చిన్నారులు వివిధ దేవి దేవతలైన వేషధారణలతో శ్రీ వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ, పద్మావతి అమ్మవారు, రాజరాజేశ్వర స్వామిరూపంలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## దుబాయ్‌లో గుండెపోటుతో జిల్లావాసి మృతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుతారి పేటకు చెందిన ముక్తార్ మోహియోద్దీన్ (27) అనే యువకుడు బ్రతుకుతెరువు కోసం దుబాయ్ వెళ్ళాడు. దుబాయిలో కంపెనీలో గత శుక్రవారం పనిచేస్తుండగా గుండె పోటుతో మృతి చెందాడు. మృతదేహం బుధవారం స్వస్థలానికి చేరుకోగా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము, జగిత్యాల టౌన్ తులసి నగర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యా నియోజకవర్గ ఇన్చార్జ్ బోగ శ్రావణి బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాడెం శంకర్,మాజీ ఎంపీటీసీ పూదరి శ్రీనివాస్, మహిళా మోర్చా టౌన్ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, ఎంబారి నారాయణ, కోల గంగారెడ్డి,నిరటి గంగారెడ్డి, ఎంబారి మారుతి, బుయ్యని రాజేందర్, చొప్పరి రాజేందర్, తిప్పని శ్రీనివాస్,బొలిశెట్టి గంగారెడ్డి, బక్కశెట్టి ఆంజనేయులు, పూదరి గంగాధర్, చింతకుంటా రాములు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## జే ఈ ఈ మెయిన్స్‌లో సౌమిక కు 93.47 ర్యాంక్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంనకు చెందిన చిమ్ముల రాజేందర్ కూతురైన చిమ్ముల సౌమిక జేఈఈ మెయిన్స్‌లో 100 శాతానికిగానూ 93.47% ర్యాంక్ సాధించింది. రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన సౌమికను పలువురు అభినందించారు.

# కార్మికుల, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## - సిపిఎంపిఎఫ్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లో పనిచేసే కార్మికుల, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఎంపిఎఫ్ రామగుండం రీజినల్ కమిషనర్ హరి పచోరిని ఏరియా అధికారులు కోరారు. ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సిఎంపిఎఫ్ రామగుండం రీజినల్ కమిషనర్ హరి పచోరి ఏరియా అధికారులతో సిఎంపిఎఫ్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కొత్తగూడెంలోని కార్పొరేట్ ఆఫీస్ ద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన మెంబర్ మాస్టర్ డేటాను సమర్పించారని తెలిపారు. సబ్‌స్క్రైబర్‌ల డేటాను సవరించడం, కాంట్రాక్ట్ కార్మికుల కవరేజీ మరియు పిఎస్-5




యొక్క సకాలంలో డిపాజిట్ మరియు తప్పనిసరి రాబడి, రెగ్యులర్ మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సాఫ్ట్ కాపీలో, అలాగే హార్డ్ కాపీలో వివి యొక్క సకాలంలో సమర్పించడం జరిగిందని తెలిపారు. సవరించిన పెన్షన్ క్లెయిమ్ సెటిల్మెంట్, సి-కేర్స్ పోర్టల్‌లో ఎస్ఓపి ప్రకారం అడ్వాన్స్ క్లెయిమ్‌ల సమర్పణ తదితర విషయాలపై చర్చించారు. ఏరియాలో ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పైన సిఎంపిఎఫ్ అధికారులు సానుకూలంగా స్పందించారు. అలాగే సందర్భంగా సిఎంపిఎఫ్ రామగుండం రీజినల్ కమిషనర్ హరిపచోరిని ఏరియా అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం ఏ.రాముడు, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనీల్ కుమార్, డిజిఎం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, ఏరియాలోని వివిధ విభాగాల అధికారులు, సంక్షేమాధికారులు, సిఎంపిఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్చక రంగరాజన్‌పై దాడి హేయమైన చర్య

## - మహాగణపతి, బిక్షేశ్వర ఆలయాల అర్చకులు పల్లి రాము, సంజీవ్

**సూర్య, మంథని**

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పైజరిగిన దాడి చాలా తీవ్రమైన, హేయమైన చర్యగా మంథని పట్టణంలో గల శ్రీ మహా గణపతి దేవాలయాల అర్చకుడు పల్లి రాము, శ్రీ బిక్షేశ్వర స్వామి ఆలయ పూజారి పల్లి సంజీవ్‌లు అభివర్ణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఆలయానికి ప్రధాన అర్చకుడుగా స్వామివారికి సేవ చేస్తున్న రంగ రాజన్ పై రామరాజ్యం పేరుతో దాడి చేయడం చాలా దారుణమన్నారు. అసలు ఆలయ పురోహితుడు చేసిన తప్పిదం ఏమిటని వారు ప్రశ్నించారు. దాడి చేసిన రాఘవ రెడ్డి రామరాజ్యం గ్రూప్ యొక్క లక్ష్యమేమిటని వారు నిడదీశారు. రామరాజ్య స్థాపనకు రంగరాజన్ ఏమైనా అడ్డుపడ్డాడా? ఏ రోజైనా ఆ రామరాజ్య ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రవర్తించాడా? తన ఆలయ నిర్వహణ పనులేవో తాను చేసుకుంటున్న అర్చకుని మీద శారీరక దాడి



చేయడం ఎంతవరకు సమంజసము అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు అర్చకుడు అనే విషయాన్ని పక్కకు పెడితే, ఒక వ్యక్తి మీద మరొక వ్యక్తి శారీరక దాడికి పాల్పడడం అంటే అతని ప్రాథమిక హక్కులకు విఘాతం కల్పించడమేనన్నారు. ఇంకా కఠినంగా చెప్పాలంటే అతని మీద అది ఒక హత్యా ప్రయత్నము లాంటిదని, ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడుతూ, ఆ చర్యలను సమర్థించుకోవడానికైనా లేదా మద్దతు కూడగట్టుకోవడానికైనా రామరాజ్యం అనే సంస్థ తరపున తామే ఈ పని చేశామని నిర్భీతిగా బాహటంగా చెప్పుకోవడం ప్రజాస్వామ్య దేశంలో ఒక క్రూరమైన స్పందనను బాహటంగా ప్రకటించడమే అవుతుందన్నారు. ఇలాంటి చర్యలు ఎవరు ఎవరి మీద చేసినా దానికి సభ్య సమాజం మద్దతు ఉండదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇలాంటి దాడులు తిరిగి నిర్వహిస్తామని భావిస్తే అది పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఆలయ పురోహితునిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి ఇకముందు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా దుండగులకు కఠిన శిక్షలు అమలు చేయాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు చేస్తూ ఉత్తర్వులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు చేస్తూ జనరల్ అసిస్టెంట్ గా త్వరలోనే ఉత్తర్వులు జారీ అవుతాయని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి పరిశ్రమలో బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ అనే డిజిగ్నేషన్ సింగరేణి పరిశ్రమ చరిత్రలో ఏళ్ల తరబడి సామాజిక అసమానతలకు గురవుతు సామాజికంగా సమాజంలో యాజమాన్య ప్రతినిధులు ఏ జనరల్ మజ్దూర్ ఇటు రావయ్యా,



ఆ మజ్దూర్ వాన్ని మంచినీళ్లు తెమ్మనవయ్యా అంటూ సింగరేణి కార్మికులను యాజమాన్య ప్రతినిధులు సంవ త్సరాల తరబడి సమాజంలో ఇబ్బంది పెడుతు న్నారని అన్నారు. "జనరల్ అసిస్టెంట్‌గా" మారుస్తూ ఒప్పందం జరిగిన అమలు పై జాప్యం చేస్తున్న కోల్ ఇండియా యాజమాన్యం ప్రతినిధు లతో మాట్లాడి అమలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కొత్త కాపు లక్ష్మారెడ్డి కోరడం వెంటనే స్పందించిన కోల్ ఇండియా యాజమాన్యం ప్రతి నిధులు అమలు చేయుటకు ఆదేశాలు త్వరలోనే జారీ చేస్తామని తెలిపారన్నారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న బదిలీ వర్కర్,జనరల్ మజ్దూర్ కార్మికులు సంస్థ పుట్టిన నుంచి ఇప్పటివరకు స్పందించని కార్మిక సంఘాల వైఖరిని గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, ఏరియా కార్యదర్శి రౌతు రమేష్, విద్యాసాగర్, ఓసీపీ-2 ప్రాజెక్ట్ పిట్ కార్యదర్శి మట్రి సంతోష్, పాక కృష్ణ పిట్ కార్యదర్శి, పిట్ కార్యదర్శి రాజ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# జీఎం పోస్టింగులపై సి అండ్ ఎండి కసరత్తు?

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో జీఎంల పోస్టుల భర్తీపై సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ కసరత్తు ప్రారంభించినట్లు తెలిసింది. డైరెక్టర్(ఆపరేషన్స్) గా ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పి అండ్ పి)గా ఏపిఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఎంపికైన విషయం విధితమే. ఈ క్రమంలో పలు జీఎంల పోస్టుల మార్పులపై సమాలోచనలు ప్రారంభం అయ్యాయి. దేశంలోనే అతిపెద్ద గని అయిన అడ్రియాలలో పనిచేయడం ఒక సాహసమనే చెప్పవచ్చు. ఈ క్రమంలో గతంలో వస్తున్న ఆనవాయితీ ఏపిఎ పోస్టింగ్‌లో కొనసాగేనా అనే చర్చ కొనసాగుతోంది. అడ్రియాల ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పనిచేసిన బి.వీరారెడ్డి ఇక్కడ జీఎంగా నియమితులయ్యారు. కాగా ఏపిఎ పై పట్టు ఉన్న ప్రాజెక్ట్ ఆఫీసర్ (ఏజీఎం) కొలిపాక నాగేశ్వర్ రావుకు ఇదే ఏరియా జీఎంగా ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. ఇక శ్రీరాంపూర్ డివిజన్ జిఎం ఎవరిని వరిస్తుందో చూడాల్సి ఉంది.

# మడిపల్లెలో బోగస్ ఓట్లను తొలగించండి

## - తాహసిల్దార్ కార్యాలయం ముందు గ్రామస్తుల నిరసన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి గ్రామ ఓటర్ లిస్టులోని బోగస్ ఓట్లను తొలగించాలని కోరుతూ ఆ గ్రామస్తులు బుధవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ అడిగొప్పుల రాణి మోహన్ మాట్లాడుతూ మడిపల్లి గ్రామంలో నివాసం లేనివారి 30 మంది పేర్లు తప్పుగా ఓటరు నమోదు చేశారన్నారు. మా గ్రామంలో 2024 డిసెంబర్ వరకు ఆధార్ కార్డు, సొంత ఇల్లు కూడా లేదని 131 బూత్ నెంబర్ లో 30 మంది బోగస్ ఓటర్లను చేర్చారన్నారు. ఈ విషయంపై సంబంధిత ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి అక్రమంగా బోగస్ ఓటర్లు నమోదు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచి కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామస్తులు సూత్రాల శ్రీనివాస్, మహమ్మద్ ఫరీద్, పిట్టల శ్రీనివాస్, కల్లేపల్లి శ్రీనివాస్,గాజుల అజయ్ పాల్గొన్నారు.

# 15న ఉచిత వైద్య శిబిరం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈనెల 15న జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జమాతే ఇస్లామీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్ తెలిపారు. ఫార్చ్యూన్ హాస్పిటల్ కరీంనగర్‌కు చెందిన ప్రముఖ వైద్యుల ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని ఫారన్ కాంప్లెక్స్ లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హృదయ సంబంధిత, సాధారణ ఆరోగ్య సమస్యలు, ఎముకలు, కీళ్ల సమస్యలు, కంటి శాస్త్ర చికిత్స, శిశువుల, పిల్లల ఆరోగ్య సేవలు, గుండె సంబంధిత టెస్టులు చేసి ఉచిత మందులు పంపిణీ చేయనున్నట్లు ఈ సందర్భంగా వారు తెలియజశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9849607860 నెంబర్‌కు కాల్ చేసి వివరాల నమోదు చేసుకోవాలని తెలిపారు.

# పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. స్వచ్ఛత హీ సేవ 2024-25 కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్‌పై మున్సిపల్ సిబ్బందితో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిబ్బందితో కలిసి మినీ ట్యాంక్ బండ్‌పై ఉన్న చెత్తను ఆయన తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని చెత్త, ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్‌లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులు మీకోసం అవగాహన సదస్సు

**సూర్య ఓదెల**



పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శానగొండ గ్రామంలో పోలీసులు మీకోసం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు, సైబర్ క్రైమ్, షీ టీం, రాబోయే సర్పంచ్ ఎలక్షన్స్ గురించి, డయల్ 100, బాల్యవివాహాలు, గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ కార్యక్రమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులకు, పాఠశాలలో ఉపాధ్యాయులకు ఉంటుందని ఆయన అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు. అదే పనిగా నేరాలను చేసే వారిపైన షీట్లు ఓపెన్ చేస్తామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.

# పరిశోధనా పద్ధతులు ప్రాజెక్టు నివేదిక తయారీ వర్క్ షాప్

**సూర్య, కొత్తపల్లి**

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కరీంనగర్. కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగము ఇన్స్టిట్యూషన్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ హైదరాబాదు గార్ల సంయుక్త ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామ కృష్ణ గారు మాట్లాడుతూ ఏ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని వారు మన కళాశాలతో మమేకమై నిర్వహించే ఈ ఒకరోజు వర్క్ షాప్ లో బీకాం విద్యార్థులు అందరూ కూడా పరిశోధనా పద్ధతుల్లో ఏ ఈ వర్క్ షాప్‌లో వివరించినటువంటి అంశాలను నిరంతరం మననం చేసుకుంటూ మంచి పరిశోధకులు కావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ ఒకరోజు వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసమూర్తి గారు మాట్లాడుతూ డిగ్రీలో ఉన్న రీసెర్చ్ మెథడాలజీ అనే సిలబస్‌కు ఈ వర్క్ షాప్ ఎంతగానో




అవసరం అవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాం లో వివరించిన అంశాలను గుర్తుచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. వర్క్ షాప్ కన్వీనర్ బోర్ల నరేష్ను మరియు కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్యాపకులు అందరికీ అభినందనలు తెలిపారు వైస్ ప్రిన్సిపల్ పి నితిన్ మాట్లాడుతూ కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు డిగ్రీలోనే పరిశోధన నైపుణ్యాలు నేర్చుకోవడం ఎంతో అదృష్టం అని తెలిపారు వైస్ ప్రిన్సిపాల్ మరియు విభాగపు అధిపతి టి రాజయ్య మాట్లాడుతూ ఈ అకాడమిక్ ఇయర్ లో విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంపొందించే ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో అటానమస్ కోఆర్డినేటర్ బి శ్రీనివాస్ ఐక్యు సి కోఆర్డినేటర్ హరిజూత్కార్ డాక్టర్ మల్లారెడ్డి డాక్టర్ రామకృష్ణ డాక్టర్ అర్జున్ డాక్టర్ ఎం శ్రీనివాస్ అరవింద్ శిరీష నర్మద రాములు ఐలయ్య మల్లేశం రాజు పూర్ణచందర్ నాగరాజు అభిలాష్ విద్య మరియు విద్యార్థిని విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. ఇదే రోజు మధ్యాహ్నం విద్యారచన నైపుణ్యాల కొరకు ఏఐ ఉపకరణాలు అనే అంశంపై ఒకరోజు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ హైదరాబాదు నుండి కీలక ఉపన్యాసకుడు ప్రొఫెసర్ వై రామకృష్ణ హాజరై ఉపకరణాలను ఎలా ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పి నితిన్, వైస్ ప్రిన్సిపల్ మరియు ఎంపీటీసీ కోఆర్డినేటర్ టి రాజయ్య, గౌరవ అతిథిగా డాక్టర్ కే సురేందర్ రెడ్డి, ఎఫ్డిపి కన్వీనర్ డాక్టర్ భూముల నరేష్, మరియు కళాశాల అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు.

## టీబి రహిత భారత్ కోసం కృషి

**- క్షయ నియంత్రణ జిల్లా అధికారి**

**సూర్య, జమ్మికుంట**

భారత ప్రభుత్వం చేపట్టిన టీబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని టీబి ముక్త్ మున్సిపాలిటీ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు



వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో టిబి లక్షణాలు ఉన్నవారికి ఆధునిక యంత్రం ద్వారా టిబి పరీక్షలు నిర్వహించినారు. అవసరమయిన వారికి ఎక్స్రేలు తీసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలలో ఎక్కువగా దుమ్ము, ధూళి, పొగ ఉన్న ప్రాంతాలలో పని చేయాల్సి వస్తుంది కనుక టిబి వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కావున ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలు చేయించుకోవాలని టిబి రహిత భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజి రెడ్డి, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చందన, కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్, మెప్మా ఎడిఎంసీ మానస, కో ఆర్డినేటర్ అశోక్ ఆరోగ్యశాఖ సిబ్బంది రాధా, నరేందర్ మరియు ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్‌కు బలం

**- ఎక్కటి రఘుపాల్ రెడ్డి - మండలంలో గ్రామ కమిటీల ఎన్నికలు**

**సూర్య, వీణవంక**

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి



తెలిపారు. బుధవారం వీణవంక మండలంలోని గ్రామాలలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. రామకృష్ణాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా గొట్టె రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా మ్యాకల మహిపాల్ రెడ్డి, కిష్టంపేట గ్రామ శాఖ అధ్యక్షులుగా మాదాసు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా కల్లపల్లి అజయ్, కొండపాక గ్రామ అధ్యక్షులుగా కోడిపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మ్యాడగోని శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి సాహెబ్ హుస్సేన్, టిపిసిసి కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు, కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, నల్ల కొండల్ రెడ్డి, చిన్నాల ఐలయ్య, గెల్లు శ్రీనివాస్, పంజాల సతీష్ గౌడ్, పత్తి సమ్మిరెడ్డి, ఈదునూరి పైడి కుమార్, మ్యాక వీరయ్య, నల్ల కొండల్ రెడ్డి, సిద్ధపల్లి మహిపాల్ రెడ్డి, వావిలాల సత్యనారాయణ, సదానంద చారి, నాయకులు పిన్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాచపల్లి కుమార్, ఆవాల రామకృష్ణ, ఎండి. సలీం, మేద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 303 డిస్ట్రిక్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ వరంగల్ ఏరియా 3 డిప్యూటీ గవర్నర్‌గా గడప కోటేష్ కుమార్ నియామకం

**సూర్య, కొత్తపల్లి**



హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ గవర్నర్ కే భారతి తో కలిసి డిప్యూటీ గవర్నర్ గా గడప కోటేష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. తన నియామకానికి కృషి చేసిన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యంగా ఉండాలంటే నడక, జిమ్, స్విమ్మింగ్, యోగ, సైక్లింగ్ క్లబ్‌లో చేరాలని పిలుపునిచ్చారు. తన నియామకం పట్ల సప్తగిరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## టీచర్ గా మారిన కమిషనర్

**సూర్య, హుజురాబాద్**

పన్నుల వసూలులో భాగంగా పట్టణంలోని ఓ పాఠశాలకు వెళ్లిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య టీచర్‌గా మారి పిల్లలకు భవిష్యత్తు పాఠాలు



వివరించారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో ఇంటి పన్ను వసూలు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది పట్టణంలోని పలు వీధుల్లో తిరిగి ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య న్యూ కాకతీయ పాఠశాలలో సిబ్బంది ఇంటి పన్ను తీసుకుంటుండగా వెళ్లగా ఆయన ఆ పాఠశాలలోని పదవ తరగతి పిల్లలకు భవిష్యత్తు పాఠాలను వివరించారు. తాను కూడా టీచర్‌గా పని చేసి, కష్టపడి గ్రూప్-1 పరీక్ష రాయడం ద్వారా కమిషనర్ అయ్యానని, మీరు కూడా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని పిల్లలకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్, గోపాల్, వెంగల్ రావు, కిషన్ రావు, ప్రతాప రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెట్రో కన్సల్టెన్సీ ఎండి సాన్వి కళాశాల సందర్శన

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌లోని రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాలను ఫారిన్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ" స్టడీ మెట్రో" ఎండి అభిషేక్ బజాజ్ సందర్శించారు. విదేశాల్లో ఉన్నత విద్య అవకాశాల గురించి విద్యార్థులు



అధ్యాపకులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ స్టడీ మెట్రో ఫ్రాంచైజ్ ఓనర్, సాన్వి కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ అభిషేక్ బజాజ్ ను ఘనంగా సన్మానించారు. భారతదేశంలోని వివిధ నగరాలలో పాటు విదేశాల్లో కూడా స్టడీమెట్రో శాఖలు సేవలందిస్తున్నా యని విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం మీద ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ శాఖలను సంప్రదించి సలహాలు సూచనలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో వివిధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు, సాన్వి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వీణవంకలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ వేణు గోపాల చారి, సభ్యులు రమేష్, చరణ్ దాస్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వీణవంక, చల్లూరు, జమ్మికుంట, ఇల్లందకుంట, తనుగుల విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విన్నవించుకున్నారు. ఏళ్ల తరబడి అనేక సమస్యలు ఉన్నాయని, స్థానిక అధికారులకు విన్నవించుకున్న పరిష్కారం కావడం లేదని పలువురు రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు విన్నవించుకున్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు గుర్తించి తమ పరిధిలో అయ్యే పనులు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ డీఈఈ లక్ష్మారెడ్డి, ఏడీఈ రాజేందర్, ఏఈ సరేశ్వర చారి, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి

**- ఇంటి ఎదుట ధర్నా**

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం రేకొండలో చింత చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కిందపడి చెంచాల సంపత్ (35) అనే యువ రైతు మృతి చెందడం వివాదా



స్పదంగా మారింది. రేకొండ గ్రామానికి చెందిన గాదెపాక రాజా లింగయ్య అనే రైతుకు చెందిన చింత చెట్టు చింతకాయను అదే గ్రామానికి చెందిన బిల్లా చిలుకవ్వ అనే మహిళ తెంపడానికి సంపత్ ను పిలిచింది. చింత చెట్టు ఎక్కిన సంపత్ ప్రమాదవశాత్తు క్రిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు, దళిత సంఘాలు చింత చెట్టు ఎక్కించిన మహిళ ఇంటి ఎదుట న్యాయం ఆందోళన చేపట్టారు. మృతి చెందిన సంపత్‌కు భార్య, ఇద్దరు చిన్న కుమార్తెలు ఉన్నారని, కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చింత చెట్టు ఎక్కడం రాదని సంపత్ తెలిపిన ఉద్దేశపూర్వకంగానే మహిళ సంపత్‌ను చింతచెట్టు ఎక్కించి ఆయన క్రిందపడి చనిపోవడానికి కారణమైందని కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకుల ఆరోపించారు. కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. చివరకు చింత చెట్టు ఎక్కించిన మహిళ, మృతుడి కుటుంబ సభ్యుల మధ్య రాజీ కుదరడంతో ఆందోళన విరమించారు.

## వేద గాయత్రి ఋషి పరివార్‌ను సందర్శించిన గీర్వాణి విద్యార్థులు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయ విద్యార్థులు బుధవారం కాట్నపల్లి గ్రామంలోని వేద గాయత్రి ఋషిపరివార్ ఆశ్రమం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఆచార్య ప్రేమ్ సహన్



సత్తివేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ, ధ్యానం, జ్ఞానం వంటి విషయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వేద గాయత్రి ఋషి పరివార్ సంస్థ నిర్వాహకులు ఆచార్య లింగమూర్తి, ఆచార్య నాగేంద్ర వారి చేత విద్యార్థులకు అద్భుతమైన, ఆనందమైన, ఆహ్లాదకరమైన హితబోధన చేసారు. ఆశ్రమంలోని ఋషి ప్రభాకర్ గురూజీ విగ్రహాన్ని సందర్శించి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అక్కడి వాతావరణంలో చెట్లు, పంటలు, గోశాలలు, పురాతన కట్టడాలకు ఉపయోగించిన సామాగ్రితో నిర్మించే భవనాలను చూసి ప్రకృతి జీవన విధానం పై అవగాహన పొందారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య, ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, వనజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవిందరాజుల జాతరలో ఎస్పి అఖిల్ మహాజన్

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో కొలువై ఉన్న గోవిందరాజుల కళ్యాణ మహోత్సవం అలాగే జాతర కార్యక్రమంలో



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా స్వామి వారి కృపాకటాక్షములు ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు అయన తెలిపారు ఈ కార్యక్రమంలో సి ఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

## - అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ బ్యాంకర్లను కోరారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ,బిసి,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.రైతుబంధు, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను పంట రుణాలకు జమ చేసుకోవడానికి వీలు లేదని, సదరు నియమాలను బ్యాంకర్లు తప్పని సరిగా పాటించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సవత్సరంలో డిసెంబర్ త్రైమాసకం వరకు జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో బుధవారం డిసిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ నెల వరకు రూ.9135.26 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 3871.78 కోట్లు, ఏం.ఎస్.ఎం.ఈ రంగంలో రూ. 173 5.58 కోట్లు, విద్యా రుణాలకు రూ.53.92 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.583.92 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.678.25 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 22 11.81 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్బిఐ అధికారి పల్లవి, నాబార్డ్ ఏజీఎం ప్రకాష్, SBI CM రామచంద్రుడు, UBI CM TGB AGM, KDCCB CEO సత్యనారాయణ, అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్లు, GM DIC, DRDO శ్రీధర్, డి ఏ ఓ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# స్వదేశీ భావజాలంతో దేశం ఆర్థికంగా మనుగడ సాధిస్తుంది

## - స్వదేశీ మేళాతో ఉత్పత్తులు, వ్యాపారులకు, కళాకారులకు గుర్తింపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్వదేశీ జాగరణ మంచ్ నిర్వహిస్తున్న స్వదేశీ మేళాతో స్థానిక కళాకారులు, ఉత్పత్తులు, వ్యాపారులను అమితంగా ప్రోత్సహించడం అభినందనీయమని, స్వదేశీ భావజాలం కలిగి ఉండి స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆర్థిక ప్రయోజనమే కాకుండా, కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం మొత్తం స్వయం సమృద్ధిని సాధిస్తుందని స్వాలంబి భారత్ అభియాన్ ప్రాంత కో కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, స్వదేశీ జాగరణ మంచ్ దక్షిణ మద్య క్షేత్ర సంఘటన కార్యదర్శి జగదీష్ జి, రాష్ట్రీయ



స్వయంసేక్ సంఘ్ తెలంగాణ పూర్వ సంఘ్ చాలాక్ బుర్ల దక్షిణామూర్తి అన్నారు. బుధవారం స్వదేశీ మేళా ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారూ మాట్లాడుతూ ముఖ్యంగా స్వదేశీ అనేది మన స్వయం సమృద్ధి తో పాటు దేశ ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సహకారం చేసే అద్భుత తారక మంత్రమన్నారు. ముఖ్యంగా స్వదేశీ వస్తువుల తయారీ దిగుమతి చేసుకున్న వస్తువులపై ఆధారపడటాన్ని అధిగమించడంలో సహాయపడుతుందని, ప్రజలు స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులను ఉపయోగించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధానంగా స్వదేశీ వస్తువుల తయారీదారుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యాతో పాటుగా ఉద్యోగం, వ్యాపారంలల్లో రాణించలని, ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలని ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సూపరిండిన్డెంట్ సుంకర శ్రీనివాస్, ఐ వి వై స్కూల్ చైర్మన్ పసువుల మహేష్ సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సూచనలు చేసి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దికోవడానికి పలు ఉదాహరణలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు ముక్క హరీష్ బాబు, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**




తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో గల శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో బుధవారం నాడు ఫార్మా డి ప్రథమ సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇస్తున్న ఫ్రెషర్స్ డే పార్టీని కళాశాల చైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ మట్లాడుతూ విద్యార్థులందరు కష్ట పడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పష్టమైన ప్రణాతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ ఫ్రెషర్ వీక్ లో నిర్వహించిన వివిధ క్రీడలలో గెలుపొందిన వారికి అవార్డులు అందజేశారు ఈ కార్య క్రమంలో కళాశాల డైరెక్టర్ K.నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.రామ నరసింహ రెడ్డి, హెచ్ఓడిలు అప్పారావు,డా. రవిందర్ రెడ్డి, డా.రాంప్రసాద్, డా. చంద్రమౌళితో పాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గోన్నారు.

## జే ఈ ఈ మెయిన్స్ లో సాయి వివేకానందకు 99.4 ర్యాంక్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంనకు చెందిన మంచికట్ల రవీందర్ కుమారుడైన మంచికట్ల సాయి వివేకానంద కు జేఈఈ మెయిన్స్‌లో 100 శాతానికి గానూ 99. 4 ర్యాంక్ సాధించాడు. జేఈఈ మెయిన్స్ లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన సాయి వివేకానందను పలువురు విద్యాభిమానులు అభినందించారు.

## స్వదేశీ మేళాలో శిశు మందిర్ విద్యార్థుల విజయకేతనం

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ విద్యార్థులు గత కొన్ని రోజుల నుండి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించబడిన స్వదేశీ మేళాలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ కాంపిటీషన్లో పాఠశాల తరపున వెళ్ళిన విద్యార్థులు కబడ్డీ ద్వితీయ స్థానంలో విజయం సాధించారు.వారి విజయాల పట్ల పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, సహ కార్యదర్శి కొండ గంగాధర్, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారని, పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**సూర్య, వీణవంక**



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో పోలీసులు విలేజ్ పెట్రోలింగ్ చేస్తుండగా ఆటోలో 5 క్వింటాల పిడిఎస్ బియ్యం ను ఎటువంటి అనుమతి లేకుండా తరలిస్తుండగా పట్టుకున్నారు. వాహనంను పట్టుకొని డ్రైవర్/ ఓనర్ గంట గణేష్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని టి. తిరుపతి తెలిపారు.

# కనుల పండువగా అమ్మవారికి పల్లకి, ఉయ్యాల సేవలు, సహస్ర దీపారాధన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో దుర్గాభవానీ అమ్మవారికి ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష హారతి, పూజ కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించారు. అమ్మవారికి పల్లకి సేవ, ఉయ్యాల సేవలతోపాటు సహస్ర దీపారాధన చేసారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణచారి, నీరుమల్ల తిరుపతితోపాటు భక్తులు పాల్గోన్నారు.

## జెఈఈ అడ్వాన్స్2005లో జాతీయ స్థాయిలో విజయపథాన్ని ఎగుర వేసిన ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




దేశంలోకెల్ల అత్యంత ప్రతిష్టాత్మకమైన (జెఈఈ మెయిన్-2025) ద్వారా నిట్ ప్రవేశానికి వెలువడిన ఫలితాలలో ఎస్ఆర్.కరీంనగర్ విద్యాసంస్థలకు చెందిన 148 మందికి పైగా విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్2005లో అర్హత సాధించి, జాతీయ స్థాయిలో విజయపథాన్ని ఎగుర వేసారు. ప్రతిభ కనబరిచిన వారిలో కొల్లూరి హాసిని 99.3, బుర్ర మాధవ్ 99.14, గోవిందారపు శివ సాయి98.53, ముదిగంటి ఋషిశ్వర్ రెడ్డి 98.10, దయ్యాల రాజ్ కుమార్ 97.61, పోగుల ఆశ్రిత్ 96.26, జవ్వజ సహస్ర 94.35, దొనకొండ సాయి చందన 92.18, మ్యాకల సంజన 91.61, నీరటి శ్రీ చరణ్ జోషి 91.12, కటుకం శ్రీలేఖ 90.10 పర్సంటేల్ సాధించారు.ఈ అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను, ప్రోత్సహించిన వారి తల్లి దండ్రులను, అధ్యాపక బృందానికి ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదా రెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కరీంనగర్ జోనల్ ఇంఛార్జ నేదురు తిరుపతి, అకాడమిక్ డీన్స్, ప్రిన్సిపాల్స్ శుభాకాంక్షలను తెలియజేశారు.




## బొమ్మల గుడిలో వైభవంగా శివకళ్యాణం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో 86వ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి కళ్యాణము వేద మంత్రోత్సవాల మధ్య ఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి ఆలయ ట్రస్టీ అయిన కొండూరు కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. జమ్మికుంట పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి మొక్కులు సమర్పించినారు. ఈ కార్యక్రమాన్ని కొండూరు కుటుంబ సభ్యుల సహకారంతో అన్న పూర్ణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో నిర్వహించారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న వారందరికీ అన్న ప్రసాద వితరణ చేపట్టారు.

## జేఈఈ మెయిన్స్ లో మెరిసిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**సూర్య, చొప్పదండి**



జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు మడిపల్లి సాయికిరణ్, తమ్మడి విష్ణువర్ధన్ జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్లో ఎన్టీఏ స్కోర్ 79. 811 7055, 62.6960 స్కోర్‌ను సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఏ.శరత్ బాబు తెలియజేశారు. విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

# ఇసుక రవాణాను కట్టుదిట్టంగా మానిటరింగ్ చేయాలి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

- ఇందిరమ్మ ఇండ్లకు తీసుకొని ఉచితంగా అందించేలా చర్యలు
- సామాన్య వినియోగదారులకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులో ఉండాలి
- ఇసుక బుక్ చేసిన 48 గంటల లోగా వినియోగదారుడికి చేరాలి
- అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు
- ప్రతి ఇసుక రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాల ఏర్పాటు
- ఇసుక సరఫరా పాలసీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇసుక రవాణాను అధికారులు కట్టుదిట్టంగా మానిటరింగ్ చేయాలని, ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇసుక పాలసీ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇసుక రీచ్ ల వద్ద తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ ఇసుక రవాణా నివారణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పేదల నిర్మించుకునే ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని, ఇసుక సరఫరా చేసే ట్రాక్టర్లు, లారీలను ఎంపానల్ చేయాలని, ఇసుక బుక్ చేసిన 48 గంటల వ్యవధిలోగా వినియోగదారుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణా జరిగే వాహనాల ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేసి అక్రమ రవాణా కు అడ్డుకట్ట



వేయాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్‌తో పాటు ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని, ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ఆన్లైన్ బుకింగ్ విధానంలో మార్పులు జరగాలని, ఆఫీస్ టైమింగ్స్ సమయంలో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళలో మార్పులు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో మానకొండూరు మండలం ఊటూరులో 6700 మెట్రిక్ టన్నులు, వీణవంక మండలం చల్లూరులో 6900 మెట్టు టన్నుల ఇసుక నిలువలు ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు నిఘా వ్యవస్థ ఉందన్నారు. ఇప్పటికే రెవెన్యూ, మైన్స్, పోలీస్, రవాణా శాఖల అధికారులు సంయుక్తంగా ఇన్స్పెక్షన్ చేసినట్లు తెలిపారు.

**- ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



ఇసుక రవాణా వ్యవస్థపై నిరంతర నిఘా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మైనింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మైనింగ్, రవాణా అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసు, మైనింగ్, రవాణా అధికారులను బృందాలుగా ఏర్పాటు చేయాలని అన్నారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసినా, అనుమతి కంటే ఎక్కువ లోడుతో ఇసుక తరలించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద నిఘా వ్యవస్థను పెంచాలని, సీసీ కెమెరాలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పి పురుషోత్తం, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వర్, ఎంవిఐ రవికుమార్, ఏఎంవిఐ హరిత యాదవ్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఇన్‌వార్డులో ఇష్టా రాజ్యం

## - ధరఖాస్తుదారులకు చుక్కలు చూపెడుతున్న సిబ్బంది

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఇన్‌వార్డులో ఇష్టా రాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమస్యల పరిష్కారం కోసం అధికారులను నేరుగా కలవలేని సామాన్యులు, సమాచార హక్కు చట్టం ద్వారా ధరఖాస్తు చేసుకునే ఆర్టిఐ కార్యకర్తలు ధరఖాస్తులు ఇన్‌వార్డులో సమర్పించుకోవడం కోసం దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఇక్కడి సిబ్బంది చుక్కలు చూపెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం ధరఖాస్తుదారులు గంటల కొద్ది నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని ఆర్టిఐ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌వార్డుకు వచ్చే ప్రతి ధరఖాస్తు తన దృష్టికి



తీసుకురావాలని, తాను తీసుకోమంటేనే ధరఖాస్తులు స్వీకరించాలని కలెక్టరేట్ పరిపాలనాధికారి హుకుం జారీ చేసినట్టు ఇన్‌వార్డు సిబ్బంది పేర్కొంటున్నారు. ఈ క్రమంలో నిత్యం బిజీగా ఉండే కలెక్టరేట్ ఏవో ధరఖాస్తులను నిషితంగా పరిశీలించే వరకు ధరఖాస్తుదారులు వేచి చూడాల్సిందే. అయితే ప్రతి శాఖలో ఇన్‌వార్డు విభాగం తప్పనిసరిగా అన్ని ధరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు చేరవేయాలి. కాగా జిల్లా పాలనాధికారి కార్యాలయంలోనే ఇన్‌వార్డు సెక్షన్‌లో సిబ్బంది ధరఖాస్తుదారులను ఇలా ఇబ్బందులకు గురి చేస్తే మిగతా శాఖల్లో పరిస్థితి ఇంకా ఎంత దారుణంగా ఉంటుందో అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కలెక్టరేట్ ఏవో హన్మంత రావును వివరణ కోరగా స.హా చట్టం దరఖాస్తుల్లో పహానీ నఖలు కోసం కూడా ధరఖాస్తు చేసుకుంటున్నారని, అందుకే తాను పరిశీలించిన తరువాతనే తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. నిబంధనల ప్రకారం సంబంధిత శాఖలను స.హా చట్టం దరఖాస్తులను బదిలీ చేసే వేసులుబాటు ఉంటుంది కదా అని ప్రశ్నిస్తే సమాధానాన్ని దాటవేయడం కోసమెరుపు.

# తిమ్మాపూర్ మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్

**సూర్య తిమ్మాపూర్/కరీంనగర్ ప్రతినిధి**

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు బుధవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న 81 మంది విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి బహుమతులు ట్రస్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) ప్రిన్సిపాల్ వనజ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లి పేరున ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలో



చదివే విద్యార్థులకు టాలెంట్ స్కూల్ నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమం చేయడము అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఈ పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని సూచించారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థులు బి అర్చన, ఏ మేఘన, పి సాహితీ, ఎస్ దేవి పి స్రామాట్‌లకు బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలు, మెమొం టోలు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పావని, అంజయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పదకొండైనా పత్తా లేని అధికారులు?

**సూర్య మల్లాపూర్**



ఎలక్షన్ కోడ్‌లో భాగంగా సంబంధిత పనులు శరవేగంగా కొనసాగాలని ఉన్నతాధికారుల సూచించినప్పటికి మండల స్థాయిలోనే అమలు లోలేదు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడం లేదు ప్రజలకు సేవలందటం లేదని నేటి దినపత్రిక సూర్యలో ఇటీవల ప్రచురించిన కథనం విదితమే అయితే.. అధికారులు సమయానికి రాకపోవడం వాస్తవమే కాని మొదటి తప్పుగా భావించి చర్యలు తీసుకోవటం లేదని గతంలో ఎంపిడివొ బదులిచ్చారు. కాని బుధవారం ఉదయం మళ్లీ పదకొండు అయినా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు విధులకు హాజరుకాలేదు. దింతో ప్రభుత్వ అధికారుల సమయ పాలనపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు గైకొంటారా.. అధికారుల ఆలస్యానికి మద్దతు పలుకుతార వేచి చూడాలి.

# డివైడర్ ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా సింగరేణి అధికారుల పూర్తి చర్యలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సూర్య ఎఫెక్ట్





సెంటినరీ కాలనీ మార్కెట్ రోడ్డు లోని డివైడర్ తో ప్రమాదం లేకుండా బుధవారం అధికారులు పూర్తి చర్యలు చేపట్టారు. ఈనెల 11వ తేదీన "ఇబ్బంది పెడుతున్న సింగరేణి డివైడర్" అనే కథనం ప్రచురించడం జరిగింది. గోదావరిఖని నుంచి సెంటినరీ కాలనీ కి వచ్చే వాహనాలు ఈ డివైడర్ లోకి చొచ్చుకెళ్లి ఎన్నో వాహనాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో ఒక లారీ డివైడర్ పైకి చొచ్చుకెళ్లిన విషయం విధితమే. ఈ విషయంపై ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు ఆదేశాలతో సివిల్ డీజీఎం బి.రాజేంద్ర కుమార్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే కొద్ది దూరం డివైడర్ ను తొలగించారు. ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా ఒక బోర్డును ఏర్పాటు చేయించారు. సింగరేణి అధికారులు స్పందించడం పట్ల స్థానికులు హర్షం వెలిబుచ్చుతున్నారు.

# రోడ్డు పక్కనే బావులు.. ప్రమాదాలకు నిలయాలు..

- ప్రమాదం జరుగుతే ఎవరూ బాధ్యులు
- బ్రిడ్జి జేపసీ ఛైర్మన్ సంపతి ఉదయ్ కుమార్

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ నుండి గుండ్లపల్లె వెళ్లే మార్గాల్లో రోడ్డు పక్కన ఉన్న బావులతో ప్రమాదం పొంచి ఉందని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్, వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఆనుకొని ఉన్న బావులవద్ద రక్షణ గోడలు, లేవు. గుండ్లపల్లి నుండి గునుకుల కొండాపూర్ వరకు డబుల్ రోడ్డు కావడంతో నిత్యం వేల సంఖ్యలో మానసా దేవి ఆలయానికి వెళ్లే వాహనాదారులు దూసుకుపోతున్నారు. అదుపు తప్పితే ప్రమాదం పొంచి ఉంది. ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. మండ లంలోని ప్రధాన రోడ్డు పక్కన ఉన్న బావులను గుర్తించి రక్షణ గోడలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల వాహనాదార్లు ఇప్పటికే పలుమార్లు కోరిన ఎవరు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ అధికారులను కోరుతున్నారు.

# గుంత ఇలా పోయేదెలా..?

**సూర్య మల్లాపూర్**



మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైపు లైన్ లీకెజితో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులు పంటపొలాలకు వెళ్ళే మార్గంలో భగీరథ పైప్ లైన్ లీక్ కావడంతో నీటి గుంత ఏర్పడిందని రైతులకు రాకపోకలు ఇబ్బంది కలుగుతుంది చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని పలుమార్లు కోరినప్పుటికి స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులు చర్యలు తీసుకొని త్వరితగతిన సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# సిరిసిల్లను అన్ని రంగాలలో నిర్వీర్యం చేసిన మాజీ మంత్రి కేటీఆర్

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కొడంగల్‌లో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయు,మళ్లీ ఎన్నికలలో 50 వేల ఓట్లతో ఓడ గొడుతామని సవాల్ విసిరాడని,సవాలు విసిరే ముందు సిరిసిల్ల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మీరు ఎలాంటి ఘనకార్యం చేశారో, ఇక్కడి పరిస్థితులు ఏమిటో గుర్తు చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని,మీరు చేసిన దోపిడీ,అన్యాయ పాలనను ప్రజలు మర్చిపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం అబండాలు వేస్తున్నారని, మీకు దమ్ము ఉంటే,ఉద్యమ చరిత్ర ఉంటే సిరిసిల్లలో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని,నిన్ను ఆదర్శంగా తీసుకొని మీ అనుచరులు ఎంతటి దోపిడి చేశారో ప్రజలకు తెలుసని, మీలాగా గుట్టలకు పుట్టలకు రైతుబంధు ఇవ్వలేదని, అర్హులకు అండగా రైతుబంధు ఇస్తున్నామని, అర్హులైన రైతులకు రైతుబంధు ఇస్తుంటే హరీష్ రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారు,జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య దొంగల ముఠాకు, నాయకత్వం వహిస్తున్న నువ్వు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం మానుకోవాలి, ఎస్సీ వర్గీకరణ తప్పుదోవ పడుతుందని తోట ఆగయ్య చెప్పడం హాస్యాస్పదం. ఇదే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వాళ్లను,బీసీలను బూతులు తిట్టిన చరిత్ర నీది, వెంకటాపురం గ్రామంలో ఓ



చిన్న పాప నీటి సంపులో పడి చనిపోతే అక్కడ ఏం చేశావో అందరికీ తెలుసు అని,దేశ చరిత్రలో బీసీ కుల గణన చేపట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం,పద్మశాలీల పేరు చెప్పుకొని ఉన్నత పదవులు నిర్వహించిన గూడూరి ప్రవీణ్ ఆ పద్మశాలిలకు ఏం చేశాడో చెప్పాలి,బతుకమ్మ చీరల పేరుపై పైసలు దొబ్బి తిన్నారని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నస్తే మొహం చాటేసిన వ్యక్తివి నువ్వు, బతుకమ్మ చీరలపై బకాయిలు పెట్టి మా ప్రభుత్వం పై ఆరోపణ చేయడం దోచుకున్నోడే దొంగ దొంగ అన్నట్లు ఉంది,పది సంవత్సరాలు సర్పంచ్ గా చేశా నని మాట్ల మధు చెప్తున్నావు కదా నీ హయాంలో ఎంత దోపిడీ చేసిన ఓ సైతం చెప్తే బాగుండు,కేటీఆర్ లాగా గెలిచి ప్రజలను పట్టించుకోకపోయినా,కేకే మహేందర్ రెడ్డి గెలవకపోయినా ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న నాయకుడు కేకే మహేందర్ రెడ్డి, మీ నాయకుడు కేటీఆర్ హైదరాబాదులో దోచుకుంటే మీరు ఇక్కడ దోచుకుంటున్నారు,మీ జిల్లెల్ల గ్రామంలో నిర్మాణం జరగని స్థలానికి డిమాండ్ నోటీస్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించిన ఘనత నీది, అగ్రికల్చర్ కాలేజీకి 30 ఎకరాల భూమిని రైతులు కోల్పోతే ఒక్క గుంట భూమి కోల్పోని మీ కుటుంబ సభ్యులకు తలా ఎకరం ఎలా వచ్చిందె చెప్పాలి,కాంగ్రెస్ పార్టీని,కేకే మహేందర్ రెడ్డి పై అవాకులు చెవాకులు పేలుతే చూస్తూ ఊరుకోం, కేటీఆర్ మెప్పు కోసం ఈ ప్రాంతంలో మనుగడ కోసం పిచ్చిపిచ్చి మాట్లాడితే ఊరుకోం,సిరిసిల్ల ఎమ్మెల్యే అయిన కేటీఆర్ రైతులకు యాసంగి పంటకు నీళ్లు ఇవ్వాలన్న సోయి లేదు, రంగనాయక సాగర్ నుండి ఈ ప్రాంతానికి రావాల్సిన నీళ్లను సిద్దిపేట ఎమ్మెల్యే అయిన హరీష్ రావు అనుచరులు అడ్డుకుంటున్నారని,రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే మీ బావతో నీ మాట్లాడి రైతులకు నీళ్లు తెచ్చే ప్రయత్నం చేయు,ఈ సమస్యపై కేకే మహేందర్ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటున్నారని, మరోసారి కాంగ్రెస్ నాయకులపై కేకే మహేందర్ రెడ్డి అనవసర ఆరోపణ చేస్తే సహించమని తెలిపారు. ఈ సమావేశంలో నేరెళ్ల నర్సింగం గౌడ్, జిల్లా నాయకులు లింగాల భూపతి,ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు లక్ష్మీరాజం,జూపల్లి రాజేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు మల్లేశం యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మునిగల రాజు,గుగ్గిల భరత్ గౌడ్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షులుగా ఏగుమామిడి కృష్ణారెడ్డి

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండల కేంద్రంకు చెందిన ఎగుమామిడి కృష్ణారెడ్డి జిల్లా రెడ్డి సంఘం ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా గెలుపొందారు. ఈ సందర్భంగా మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు ఏసి రెడ్డి రామిరెడ్డి,సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,తంగళ్లపల్లి మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి,తంగళ్లపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులు బాల్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుక దేవి ఆలయ ఆవరణంలో నిర్మించనున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి చందుర్తి గ్రామానికి చెందిన ఎన్నారై మోతే లచ్చయ్య లక్ష 16 రూపాయల నగదును గౌడ సంగం పెద్ద మనుషులకు మోతే లచ్చయ్య తన చేతుల మీదుగా అందజేశారు. అలాగే గ్రామం లోని యాదవ కులసంఘం వారు 50000/- రూపాయలు ఆలయ నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్ద మనుషులు మాట్లాడుతూ, మల్లికార్జున స్వామి ఆలయానికి లక్ష 16 వేల రూపాయలు అందజేసిన మోతే లచ్చయ్యకు యాదవ కులస్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి సత్యం. కత్తి తిరుపతి, గంగాధర్, పులి నారాయణ, మోతే బాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్రి కృష్ణ మార్త గంగాధర్, చిలుక భూమేష్, సిరికొండ మల్లయ్య, లింగయ్య, ఈశ్వర్, తిరుపతి, సురేష్, మట్కం తిరుపతి, మట్కం దేవయ్య పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించండి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి**

**సూర్య, ఇల్లంతకుంట**



కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్‌ల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ నెల 27వ తారీఖున జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపించలని మండలంలోని పట్టభద్రులను కోరారు. ఈ సమావేశంలో ఏ ఎంసి వైస్ చైర్మన్ ఏనుగుల ప్రసాద్,అధికార ప్రతినిధి పసుల వెంకటి,మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కొమ్ముల నర్సింగం, నర్సింహా రెడ్డి, రాజేశం, వీరేషం, సురేందర్ రెడ్డి, రజినీకాంత్, అనుబంధ సంఘాల అధ్యక్షులు జమాల్,జెట్టి మల్లేశం,మాజీ ఎంపీటీసీ లు కర్ణాకర్ రెడ్డి, కిషోర్, మామిడి నరేష్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను,అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## అడ్డదారిలో అధికారంలోకి వచ్చింది బిఆర్ఎస్

**- చొప్పదండి ప్రకాష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తుంటే జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆరోపించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడిన తప్పుడు మాటల్ని ఖండించారు. కాంగ్రెస్ పార్టీని ముంచి పది సంవత్సరాలు బి ఆర్ఎస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తుంటే జీర్ణించుకోలేక బిఆర్ఎస్ తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని,తెలంగాణ కోసం కష్టపడ్డ కేకే మహేందర్ రెడ్డిని కాదని కేటీఆర్ అడ్డదారిలో అధికారంలోకి వచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు సాగుతుందని 42 శాతం బీసీలకు కేటాయిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. దళితుల భూములను లాక్కొని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కట్టబెట్టారని ఆరోపించారు. రిజర్వేషన్ అమలు చేయడంలో రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నాడని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవూ పలికారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,రాగుల జగన్ చిన్నమనేని కమలాకర్ రావు,కల్లూరి చందన,గడ్డం విక్రమ్,నేరెళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల గొంతుకోసే ప్రయత్నమే కాంగ్రెస్ లక్ష్యం

**- మెంగని మనోహర్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీసీ కులగణన పేరుపెట్టి బీసీల సంఖ్యను దాదాపు 40 లక్షల తక్కువ చేసి బీసీ ప్రజల గొంతుకోసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండిస్తూన్నాట్లు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్,బీఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు శీలం స్వామి తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలను రాజకీయ,విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాలలో అనగదొక్కే కుట్రలో భాగంగా ప్రభుత్వం ఈ కులగణను జరిపినట్టు కనబడుతుందని, 2014లో కేసీఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి అందులో బీసీలు 1,85,61,856 చూపిస్తే ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సర్వే బీసీ'గణన పేరుతో 1,64,09,179 చూపిస్తూ 21,52,677 మంది బీసీలను తక్కువ చూపి పరోక్షంగా బీసీలకు చేతిలో బెల్లంపెట్టి గొంతు కోసి చంపినంత పని చేస్తుందని అన్నారు. మళ్ళీ ఈ పది సంవత్సరాల నుండి పుట్టిన బీసీ జనాభాను చూపించలేదని, బీసీ సంఘాల అంచనా ప్రకారం దాదాపు 40 లక్షల బీసీ జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేలో తక్కువ చూపించినట్టుగా చెబుతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మళ్ళీ రీసర్వే చేపట్టి నూతన గణంకాలను చూపించాలని డిమాండ్ చేశారు. రీసర్వే చేయని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో ఒక బీసీ బిడ్డ కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కుల యాదగిరి,ఎండి. జహంగీర్,అవురం శరత్,నారోజుల నరేంద్ర చారి,వంగూరి దిలీప్,పిట్ల వినోద్,సిలివేరి సన్నీ,శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క మిని జాతర ఉత్సవం ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో సమ్మక్క సారక్క మిని జాతర ఉత్సవం ప్రారంభం అయింది. ఈ క్రమంలో ఉత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కోయ పూజారులు సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో సారక్క గద్దెకు చేరుకునే ముందు ప్రధాన బోనం డప్పు చప్పుల్ల మధ్య తీసుకవచ్చారు. ఈ తరుణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం నిర్వహించారు. మినీ సమ్మక్క సారలమ్మ ఉత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని కోరారు. పెంచికల్ పేట్ గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతర ఉత్సవ వేడుకలు కన్నుల పండుగ జరిగింది.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**- తాహసిల్దార్ పి జగదీశ్వర్ రావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల సెక్టోరల్ ఆఫీసర్ కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వరరావు తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్‌లో 1538 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా ఇరవై ఒక్క మంది టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్‌లో రెండు పోలింగ్ కేంద్రాలు, ఓదెలలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## మారేడుగొండలో ఎల్లమ్మ పట్నాల మహోత్సవం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని మారేడుగొండ గ్రామంలో శ్రీశ్రీశ్రీ. రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం నూతన తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పి. సుమన్ ను జల్లారం మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు పటేల్ బుధవారం తహశీల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట చందనాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రబెల్లి పురుషోత్తం రావు, జల్లారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మల్లెపల్లి స్వామి, చింతల చంద్రయ్య ఉన్నారు.

# బీసీ సదస్సును విజయవంతం చేయాలి

## - బీసీ సాధికారత నేత పోలాస నరేందర్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో త్వరలో జరుగనున్న బీసీ సదస్సును విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పోలాస నరేందర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వేను స్వాగతిస్తున్నాము.కానీ పారదర్శకంగా, పటిష్ట వంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగక పోవడం వలన బీసీలకు జరుగనున్న నష్టాన్ని బీసీ సంఘాలన్నీ ఏకమై రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా పోరాడే సమయం ఆసన్నమైనందున భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా వేములవాడలో జరుగనున్న బీసీ సదస్సును సమిష్టిగా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే నివేదికలో గత ప్రభుత్వ హయంలో జరిపిన సర్వేలో లో కంటే ప్రస్తుత సర్వేలో 5 శాతం బీసీలు తగ్గారని గత ప్రభుత్వ సర్వేలో బీసీల జనాభ 51శాతం లెక్కన కోటి 85 లక్షలు ఉన్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే లో బీసీల జనాభ 46 శాతం లెక్కన కోటి 60 లక్షలు ఉన్నారని, గతంలోని సర్వే కంటే ప్రస్తుత సర్వేలో బీసీలు పెరుగాల్సింది పోగా, సుమారు 5 శాతం తగ్గడం విడ్డూరంగా



ఉందని, ఇందు వల్ల సుమారు 21 లక్ష మంది బీసీలు తగ్గారన్నారు. మొక్కుబడిగా,నిర్లక్ష్యంతో సర్వే చేయడంతో పాటుగా, సర్వే అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో ఇంటికి తాళాలు ఉండడం, కొంత మంది ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ రిత్యా తదితర పనులపై వెళ్ళడం వల్ల, కొంత మంది వలస పోవడం వలన మరి కొంత మంది సర్వే పైన అపనమ్మకంతో సమాచారాన్ని అందించక తిరస్కరించడం వల్ల, ఇండ్లు లేనివారిని, రోడ్ల పక్కన నివసించేవారినీ కవర్ చేయక పోవడం వలన సమగ్ర కుటుంబ కులగణన సర్వే అసంపూర్తిగా జరిగి అనుకున్న లక్ష్యాలను సాధించలేక తప్పుల తడకగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వే నివేదికను అన్ని కులాలతోపాటుగా ,మేధావులు, సామాజిక వేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, చిత్తశుద్ధితో,ఆత్మశుద్ధితో మళ్లి రీసర్వే జరిపి బీసీలకు ద్రోహం తలపెట్టకుండా,న్యాయం జరిగే విధంగా,న్యాయ నిపుణుల పర్యవేక్షణలో సర్వే జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు.లేనియెడల బీసీల మహొద్యమం ఆరంభం అవుతుందని, మరో తెలంగాణ ఉద్యమం తరహా పోరాటానికి బీసీ లంత సన్నద్ధం అవుతున్నారని, రాజ్యాధికా రంలో ఏ కులాలు ఉంటే ఆయా కులాలకు అనుకూలంగా విధానాలు ఉండడం సరైంది కాదు. జనాభ ప్రతిపతికపై బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరుగాలన్నారు. సమగ్ర కుటుంబ కులగణన సర్వే వలన బీసీలకు జరిగే అన్యాయాన్ని రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా ఎదుర్కొందామన్నారు. రాబోవు రోజుల్లో బీసీలు రాజ్యాధికారం సాధించుకొనుటకుగాను బీసీలు ఐక్యంగా ఉండి పోరటంకై ముందడుగు వేద్దాం. బీసీల ఐక్యతను చాటుదామని, బనాభ ప్రాతిపదికపై బీసీల హక్కులను సాధించుకుందామని పేర్కొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**- చొప్పదండి నియోజకవర్గంలో అంతటా విజయ ఢంకా మోగిద్దాం**

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్**

**సూర్య మల్యాల**



కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు బుధవారం బుధవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. అవకాశం రాలేదని ఎవ్వరూ బాధపడొద్దని, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ల ఎన్నికలు ఉన్నందున అవకాశాలు కచ్చితంగా వస్తాయన్నారు.ఆరు గ్యారెంటీలు అమలు చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయింది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కూడా బాధపడే రోజు వచ్చేది కాబట్టి మనం ఉద్యమంగా పోరాడాలి.కాంగ్రెస్ దొంగ హామీలను ప్రజల్లో ఎండగట్టేది రైతుభరోసా రామ్ రామ్ చెప్పిన కాంగ్రెస్ అవ్వ తాతలకు 4000 పెన్షన్ తులం బంగారం 2500 మహిళా పెన్షన్ జాబ్ క్యాలెండర్ రుణమాఫీ ఎడపాయే ప్రజలు బలంగా వినిపించాలి వాళ్ళు చెప్పిన దొంగ హామీలు గురుంచి ప్రతి ఒక్క హామీని కూడా వివరించాలి అలాగే మన కేసిఆర్ గారి ప్రభుత్వంలో చొప్పదండి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు కూడా తమరి గ్రామాల్లో బలంగా వినిపించాలి కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలువాలని అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా సమన్వయంతో పని చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పోతారం నూకపల్లి సింగల్ విండో చైర్మన్‌లు సాగర్ రావు, మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ తైదల శీలత, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు రౌతు రవివర్మ, మిట్టపల్లి దశరథం, బెజ్జంకి చిన్న దుర్గయ్య, పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో జిల్లాను ముందంజలో నిలబెట్టాలి

**- జిల్లా ఇంచార్జి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు కాముని వనిత నలినీకాంత్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబా, రాష్ట్ర అధ్యక్షు రాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు రావడం సంతోషిదాయకమని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం చెయ్యడానికి సెప్టెంబర్ 15 న మొదలైన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి మహిళా నాయకురాలు విజయవంతం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందని, అదే స్పూర్తితో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలని అన్నారు.మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సభ్యత్వం నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, మహిళ కాంగ్రెస్ జిల్లా విభాగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న వారందరు సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు.మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనితకి సహకరిస్తు,సభ్యత్వ నమోదును పెంచాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని కోరారు.ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్,సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ కోడం అరుణ, సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి,గట్టు రుక్మిణి,సత్య లక్ష్మి, మండలాల అధ్యక్షురాలు హారిక,లహరి,లత,సత్య ప్రసన్న, రాజ్యలక్ష్మి,లహరి,జిల్లా కమిటీ మెంబర్స్ పట్టణ కమిటీ మెంబర్ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## శ్రీ సంతు గురు రవిదాస్ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

శ్రీ సంతు గురు రవిదాస్ 648వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా నిర్వహించారు.మోచి కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ సంతు గురు రవిదాస్ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. సిరిసిల్ల మోచి సంఘ భవనంలో రవిదాస్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం వచ్చిన



భక్తులకు అన్నదన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సంతు గురు రవిదాస్ చిత్రపటంతో పట్టణంలో శోభాయాత్ర చేపట్టారు సిరిసిల్ల పట్టణంలోని మోచి కులస్తులంతా ఇట్టి శోభ యాత్రలో పాల్గొని రవిదాస్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ముత్యం,ప్రధాన కార్యదర్శి సుధాకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వోటాధికారి రామచంద్రం,కావల్ల బిక్షపతి,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు వోటారికారి దేవేందర్,జిల్లా అధ్యక్షుడు కావాళ్ళ చంద్రశేఖర్, సిరిసిల్ల నూతన బాడీ మెంబర్స్,సిరిసిల్ల మోచి సంక్షేమ సంఘ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పులు తడక

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడక అని బుధవారం చందుర్తి మండల కేంద్రంలో మీడియా సమావేశంలో చందుర్తి మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చింతకుంట సాగర్ అన్నారు. అలాగే బీసీలను తక్కువ చేసి చూపించే విధంగా కులగణన ఉందని తెలిపారు.ముస్లింలను చేర్చడం ద్వారా నిజమైన బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బీసీలకు 42శాతం రిజ్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సంఘాలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## మహిళ ఉద్యోగుల సాధకభాదలను తెలుసుకున్న సిఅండ్ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్‌కి రెండోసారి పొడిగింపు రావడంతో ఆయన బొగ్గు ఉత్పత్తిపై దృష్టి సారించారు. ఈ మేరకు బుధవారం శ్రీరాంపూర్, మందమర్రి డివిజన్లలో నూతన డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పిపి) తో కలిసి ఆయన పర్యటించారు. ఆర్ కె-7 బొగ్గు గనిలోకి దిగి అక్కడి స్థితిగతులను, బొగ్గు ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. అదే విధంగా మహిళ ఉద్యోగులను కలిసి ముచ్చటించారు. వారి సాధకభాదలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులైనా ఉంటే తెలియ చేయాలని సూచించారు. ఆయన వెంట మందమర్రి జిఎం దేవేందర్, బెల్లంపల్లి జీఎం మునిగంటి శ్రీనివాస్, ఏజెంట్ కుర్మా రాజేందర్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు ఎంపికైన ప్రధానోపాధ్యాయులు

**సూర్య, రాయికల్**



జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 28న తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సైన్స్ సదస్సుకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు." మన చుట్టూ ఉన్న ప్రపంచం లో విజ్ఞాన శాస్త్రం"అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశోధన పత్రాలు ఆహ్వానించగా, జగిత్యాల జిల్లా నుండి అభయ్ రాజ్ రూపొందించిన పరిశోధన పత్రం ఎంపిక కాగా,ఈ నెల 28న రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధన సంస్థ నందు తాను రూపొందించిన "ప్రయోగశాలగా వంట శాల" పరిశోధన పత్రం ప్రదర్శించనున్నారు.ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము,మండల విద్యాధికారి శ్రీపతి రాఘ వులు,పీఆర్ టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య తదితరులు అభినందించారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పెంచాల సత్యనారాయణ

**సూర్య వేములవాడ**



భారత మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎన్నికైన పెంచాల సత్యనారాయణ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) వేములవాడలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయునిగా విధులను నిర్వర్తిస్తూ ప్రజా సమస్యల పట్ల విశిష్ట సేవలను గుర్తించి పెంచాల సత్యనారాయణని భారత మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రానికి నియామకం అయ్యారు. ఈ పదవిలో సంవత్సర కాలం కొనసాగుతారని భారత మానవ హక్కుల కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరి ఎన్నిక సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు బూక్య బన్నాజి, ఉపాద్యాయులు హరికృష్ణ, బొజ్జ కృష్ణ మాధవి, రాధిక, సవిత అభినందనలు తెలిపారు. తన పై నమ్మకాన్ని ఉంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బాధ్యత లు అప్పగించి నందుకు భారత మానవ హక్కుల కౌన్సిల్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజా హక్కుల సమస్యల సాధన కై ఉచితంగా, శక్తి వంచన లేకుండా నిష్పక్షపాతముగా కృషి చేస్తానని పెంచాల సత్యనారాయణ తెలిపారు.

# ఎంపిడివో స్వరూపను అభినందిస్తున్న మండల ప్రజలు ...

## -నేటితో భాద్యతలు చేపట్టి యాడాది పూర్తి...

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల ఎంపిడివో స్వరూప భాద్యతలు చేపట్టి నేటితొ సంవత్సరం పూర్తి అవుతుంది.గత సంవత్సరం 2024 ఫిబ్రవరి 13 న కొడిమ్యాల ఎంపిడివో గా స్వరూప భాద్యతలు చేపట్టారు. అంతకు ముందు చొప్పదండి ఎంపిడివో గ మూడు (3) సంవత్స రాలు విధులు నిర్వహించారు గతంలో చొప్ప దండి లొ భాద్యతలు నిర్వహించిన సందర్భం లొ విధులు సక్రమంగా నిర్వహిస్తూ అక్కడి ప్రజాప్రతినిధుల నుండి జిల్లా అధికారుల నుండి ప్రశంసలు అందుకున్నారు.కొడిమ్యాల మండల ఎంపిడివో గ భాద్యతలు చేపట్టిన నుండి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరే విదంగా అంకిత భావంతో పని చేస్తున్నారు. ఉన్నత అధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులను సక్రమంగా నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. గత సంవత్సరం వేసవి కాలంలో మండలం లోని కొన్ని గ్రామాలలో స్థానిక ప్రజలకు తాగు నీటి కి ఇబ్బంది గ ఉన్న సమస్యను గుర్తించి స్వయంగా క్షేత్ర స్థాయిలోకి వెళ్ళి స్థానిక ప్రజలతోటి నేరుగా మాట్లాడి ఉన్నత అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొన్ని గ్రామాలలో అవసరం ఉన్న చోట బోర్లు వెయించడం పైపు లైన్లు వేయించడం జరిగింది. దీంతో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో సమస్య తీరింది మండలం లోని ప్రభుత్వ పాఠశాలలను మాడల్ స్కూల్ ను కస్తూర్బా గాంధీ హాస్టల్లను స్వయంగా సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేసి మధ్యాహ్న భోజనం సరిగ ఉండే విధంగా కృషి చేశారు. విద్యార్థిని విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు మండలం లోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఉన్నత అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మూత్రశాలలు నిర్మించి బాలికలకు ఇబ్బంది లేకుండ చేశారు. కొన్ని గ్రామాలలో తరగతి గదులు శిధిలావస్థలో ఉన్నవాటిని గుర్తించి ఉన్నత అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పునర్నిర్మాణం కోసం దృష్టి సారించి నిర్మించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని దిగ్విజంగా చేపట్టారు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగనన సర్వేను మండలం లో ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తూ దిగ్విజయంగా పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఉచిత విద్యుత్ (ఇంటి బిల్లు) గ్యాస్ సబ్సిడీ సిలిండర్ పథకాలను పూర్తి స్థాయిలో అమలు అయ్యేవిధంగా కృషి చేశారు.మండలం లోని కొన్ని గ్రామాలలో డెంగ్యూ వైరస్ వ్యాప్తి చెందినప్పుడు స్వయంగా గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామ పంచాయతి ల ద్వారా గ్రామాలలో పరిశుభ్రంగా ఉండే విదంగా పంచాయితి కార్యదర్శుల ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారు.వైద్య సిబ్బంది తొ మాట్లాడి సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో ప్రత్యేకంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయించారు. డెంగ్యూ వ్యాధి సోకిన వారిని గుర్తించి మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రులకు తరలించి వైద్య అందే విధంగా చేశారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు కట్టించాలని నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పూర్తి స్థాయిలో చేపట్టి పూర్తి చేశారు. పైలెట్ ప్రాజెక్టుగా మండలం లోని రాంసాగర్ గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామం లొ ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద లబ్ధిదారులను ఎంపిక చేసి అందించారు. రైతు భరోసా ను రాంసాగర్ గ్రామ రెవిన్యూ పరిధి లో ఉన్న వారికి అందించారు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే అవకాశాలను ఉన్నత అధికారుల నుండి వచ్చే అవకాశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను చేపడుతూ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు పూర్తి స్థాయిలో చేరే విదంగా కృషి చేస్తున్నారు.మండలం లోని అన్ని గ్రామాలలొ పర్యటిస్తూ స్థానిక ప్రజలతొ మాట్లాడి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కరిస్తున్నారు పనికి ఆహార పథకం (ఈజీఎస్) ద్వారా మండలం లోని అన్ని గ్రామాలలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టి పెద్ద మొత్తంలో చెట్లను పెంచాలనే ఉద్దేశంతో పచ్చటి వాతావరణాన్ని కల్పించడం కోసం కృషి చేస్తున్నారు. కింది స్తాయి సిబ్బందికి గ్రామ పంచాయతి కార్యదర్శులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తు ముందుకు సాగుతున్నారు.ఈ సందర్భంగా కొడిమ్యాల మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు ఎంపిడివో స్వరూప ను అభినందిస్తూ ప్రసంసిస్థున్నారు. భవిష్యత్ లో ఇంకా ఉత్సాహం తొ పని చేస్తు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి ఉన్నత అధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విదంగా కృషి చెయ్యాలని అధికారుల ద్వారానే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఎంపిడివో స్వరూప ను ఆదర్శంగా తీసుకుని పని చెయ్యాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### -పంచాయతి కార్యదర్శులు, సిబ్బంది సహకారం తొనే సాధ్యం

**- ఎంపిడివో స్వరూప**



ఎంపిడివో స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నత అధికారుల ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తున్నాము ప్రతి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాలనేదే ప్రభుత్వం ఉద్దేశం ఉన్నత అధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు పూర్తి స్థాయిలో అందే విధంగా కృషి చేస్తున్నాము ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో పనిచేయాలని సూచించారు మొదటి నుండి అంకిత భావంతో పనిచేస్తామని గ్రామ పంచాయతి కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది సహకారం తో ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తున్నాము ఉన్నత అధికారుల నుండి ప్రజల నుండి ప్రశంసలు అందినప్పుడు సంతోషంగ ఉంటుంది అని ఇది పని తీరును గుర్తించినట్టుగా భావిస్థామని ఇది మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు పంచాయతి కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మండలం లోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సహకారం తో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నాము భవిష్యత్ లో అందరి సహకారం తో ఉన్నత అధికారుల ఆదేశాలకు అనుగుణంగా ఇంకా ఉత్సాహం తొ పని చేస్తామని తెలిపారు.

# నల్లగొండ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామం లోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని రథోత్సవం సందర్భంగా బుదవారం ప్రత్యేకంగా దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేకంగ పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ భవిష్యత్ లో చొప్పదండి నియోజక వర్గం ప్రజలను చల్లగా చూడాలని స్వామి వారిని వెడుకున్నాం అని తెలిపారు. ఆలయ అదికారుల తోటి మాట్లాడి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ చూడాలని ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈవో వెంకన్న, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, శంకర్ గౌడ్,పిడుగు ప్రభాకర్ రెడ్డి, ముమ్మాడి స్వామి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గోపాల్‌పూర్ గ్రామంలో యూరియా వినియోగంపై అవగాహన

**సూర్య మంథని రూరల్**





మంథని మండలం గోపాల్ పూర్ గ్రామంలో వ్యవ సాయ అధికారుల ఆధ్వర్యంలో బుధ వారం రైతులకు అవగాహన కార్య క్రమం నిర్వహిం చారు. దీనిలో భాగంగా గ్రాణులార్ యూరియా మరియు నానో యూరియా గురించి వివరించడం జరిగింది. నానో యూరియాని డ్రోన్ ద్వారా దాసరి విశ్వనాథ్ పొలంలో డెమోగా వేసి చూపించడం జరిగింది.దీని ద్వారా రైతులకు సాగులో ఖర్చు తగ్గించుకొని దిగుబడి పెంచుకోవచ్చని మంథని ఏడీఏ అంజనీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మంథని ఏఓ నవ్య ,మండల ఏఈఓ లు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బీసీ యువత పెద్ద ఎత్తున పోటీ చేయాలి

## - బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్

**సూర్య కొత్తపల్లి .**



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ యువత పెద్ద ఎత్తున పోటీచ ేయాలని బిసి రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలు అత్యధిక శాతం బీసీలు ఉన్నారని భవిష్యత్తులో రానున్నది బీసీల రాజ్యం అని పేర్కొన్నారు. బీసీలు ఐక్యంగా ఉండి ప్రభుత్వ నుండి రావాల్సిన సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున లబ్ధి పొందాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు,సురేష్ ,గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కాలెండర్ ఆవిష్కరించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ యొక్క డైరీ, కాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కె. వెంకటరమణ మాట్లాడుతూ హెల్త్ ఎడ్యుకేటర్లు ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజాలలోకి తీసుకెళ్ళడం, అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారని, వారి యొక్క సేవలను కొనియాడరు.ఈ కార్యక్రమములో డా.రవీందర్, డి.టి.సి.ఓ., ఖాదర్, కార్యాలయ ఏ.ఓ, స్వామి, సూపరింటెండెంట్, తెలంగాణ రాష్ట్ర హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, పంజాల ప్రతాప్, హెల్త్ ఎడ్యుకేటర్ కైక, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిలుకూరి అర్చకుడు రంగరాజన్‌పై దాడి సరికాదు

**సూర్య, హుజురాబాద్**



చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి సంఘటనలు సరికావని తెలంగాణ బ్రాహ్మణ సేవ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విష్ణుదాస్ గోపాల్ రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆలయ అర్చకులు భగవంతుని సేవలో సమాజ శ్రేయస్సు కోసం నిత్యం తపిస్తూ ప్రజలు అందరు బాగుండాలని అనుకుంటారని అన్నారు. నిత్యం భగవంతుణ్ణి వేడుకునే అర్చకుని పై దాడి ఎంతో నీచమైన చర్య అని అన్నారు. ఇలాంటి దాడులు జరగడం శోచనియమే కాకుండా ధార్మిక సంప్రదాయాలపై జరిగిన దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని, అర్చక సమాజానికి, హిందూ ధర్మానికి, ఆలయ సంప్రదాయాలకు ఆటంకంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షులు గంగు ఉపేంద్రశర్మ, రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు, రాష్ట్ర కన్వీనర్ పవన్ కుమార్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు కెబి శర్మ, భాస్కర శర్మ, రాఘవ చార్యులు, ట్రెజరర్ చిట్టంపల్లి ఉపేందర్ రావు, ఇందుర్తి నరేష్ కుమార్, ఐవి రమేష్ కుమార్, శ్రావణ్, విమల్ కుమార్, ఎలబాక కృష్ణ, అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాహుల్ శర్మ, జిల్లా కార్యదర్శి నందకిశోర్ శర్మ, లలిత్ శర్మ, రామకృష్ణ శర్మ, భగవతుల శ్రీకాంత్ శర్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండం రాఘవ రావు, కమలాపురం మండల అధ్యక్షులు విష్ణుదాస్ గిరిదర్ రావు, జిల్లా నాయకులు విష్ణుదాస్ వంశీదర్ రావు, ఇందర్తి జానకి రామయ్య శర్మ, రవీందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.